ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

అన్నమయ్య

జిల్లా వార్తలు

7

ఆదివారం 26 జనవరి 2025




ప్రభుత్వ స్థలమా.. కబ్జా చేసేయ్..

● కుంటలు, చెరువులు మాయం

● రెవెన్యూ శాఖ మంత్రికి ఫిర్యాదు చేసిన స్థానికులు

● 15 రోజుల్లో నివేదిక ఇవ్వాలన్న మంత్రి ఆదేశాలు బేఖాతర్

● ఆక్రమణలపై నిగ్గు తేల్చని అధికారులు



From
B. Chendreyudu,
S/o. Late B. Nagaiah,
Burraladinnepalli village,
T. Sundupalli Mandal,
Annamayya District.

Burraladinnepalli,
Dt: 23-12-2024.

To
The Hon'ble Minister for Revenue,
Government of Andhra Pradesh
Amaravati.

Respected Sir,

Sub:- Request for action against Bhumarapu Jayaram and Bhumarapu Ramanna residents of Burraladinne palli village for encroaching 10 acres of Government Land in Sy.Nos.289/1, 289/2, 289/3, near to Chennakesava Swamy Temple in T. Sundupalli Revenue Village – Reg.

I submit that a kunta (pond/tank) is existing for more than two hundred years in survey no. 289 of T. Sundupalli Revenue village in Rajampet Revenue Division. This kunta is the main source of irrigation for all the agricultural lands in the village.

I further submit that I and other farmers depend on kunta water for irrigation. We also use well, located near to the kunta, for agriculture needs.

I further submit that Bhumarapu Ramanna and Bhumarapu Jayaram have illegally occupied 10 acres of kunta (pond/tank) land in survey numbers 289/1, 289/2 and 289/3. This father & son duo also drilled a borewell in it.

Due to these encroachments, irrigation facility to my agricultural lands was severely affected. Moreover, the well that is being used for agriculture also dried up.

15 రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఫిర్యాదుపై సంతకం చేసిన రెవెన్యూ శాఖ మంత్రి

సుండుపల్లె, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): గుట్టలు, కుంటలు, చెరువులు, ప్రభుత్వ స్థలాలు ఏది కనిపించినా కబ్జా చేసేస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో కొందరు నాయకులు ప్రభుత్వ స్థలాలను ఎలా కాజేశారో అదేవిధంగా ప్రస్తుత కూటమి ప్రభుత్వంలోనూ గుట్టలు, కుంటలను కొంతమంది ఆక్రమిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఒకటి, రెండు కాదు మండలంలో పదుల సంఖ్యలో గుట్టలు మాయం అవుతున్నాయి. చెరువులను కూడా వదలడం లేదు. ఇదంతా రెవెన్యూ శాఖాధికారులకు తెలిసినా, పత్రికల్లో కథనాలు వస్తున్నా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని కొందరు అధికార కూటమి నాయకులు అంటున్నారు. మండల కేంద్రం నడిబొడ్డున భూఆక్రమణలు జరిగినా, అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నా చర్యలు మాత్రం కనిపించడం లేదు. కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపు 8 నెలలు కావస్తున్నా సుండుపల్లె మండలంలో రెవెన్యూ అధికారులు కబ్జాలు, అక్రమ నిర్మాణాలపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలున్నాయి. ఇకనైనా భూఆక్రమాలపై జిల్లా అధికారులు దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

మంత్రి ఆదేశిస్తే మాకేంటి అనుకుంటున్నారా..?

సుండుపల్లె మండలంలోని సుండుపల్లె-3 పరిధిలోని బుర్రలదిన్నెపల్లె సమీపంలోని చెంద్రాయుడు ఆలయం ఉత్తర భాగాన, పడమర భాగాన ఉన్న చెన్నకేశవస్వామి ఆలయ భూముల్లో భాగమైన కుంటలను స్థానికులు ఆక్రమిస్తున్నారని బుర్రలదిన్నెపల్లెకు చెందిన భూమారపు చెన్నరాయుడు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు జనవరి 2వ తేదీ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు మంత్రి ఆదేశాలతో జిల్లా మండల అధికారులకు ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు అందాయి. 289-1, 289-2, 289-3 సర్వే నెంబర్లలో ప్రభుత్వ భూములు గుట్టలు, కుంటలు అన్యాక్రాంతం అయ్యాయని, ప్రభుత్వ స్థలంలోనే ఫారంపాండ్ నిర్మించారని, సుమారు పది ఎకరాలు ఆక్రమించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. 15 రోజుల్లో ఆక్రమణలపై నిగ్గు తేల్చాలని రెవెన్యూ శాఖ మంత్రి జిల్లా అధికారులను ఆదేశించారు. 20 రోజులు అవుతున్నా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. రెవెన్యూ శాఖ మంత్రి ఆదేశిస్తే మాకేంటి అనే రీతిలో రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మంత్రి ఆదేశించినా ఇప్పటి వరకు కనీసం అది ప్రభుత్వ స్థలమా లేదా ప్రైవేటు స్థలమా అనేది కూడా తేల్చకపోవడం పలు అనుమానాలకు దారితీస్తోంది. రెవెన్యూశాఖ మంత్రి ఆదేశాలకే గతి లేకపోతే ఇక సామాన్యులు ఫిర్యాదు చేస్తే రెవెన్యూ అధికారులు ఏ మేరకు పనులు చేస్తారో అర్థం కాని పరిస్థితి సుండుపల్లె మండలంలో దాపురించింది.



ఆక్రమణకు గురైన చెన్నరాయునికుంట



కుంట సమీపంలో గుట్టను చదును చేసిన దృశ్యం

రూపు కోల్పోయిన కుంటలు, చెరువులు

మండలంలో గుట్టలు, కుంటలు, చెరువులు రూపు కోల్పోతున్నాయి. మట్టి అక్రమ రవాణా కోసం కొందరు, తమ భూముల పక్కనే ఉన్న గుట్టలు తమవే అన్నట్లుగా మరికొందరు గుట్టలను చదును చేస్తున్నారు. మండల కేంద్రం చుట్టుపక్కల గత వైసీపీ పాలనలో జగనన్న ఇంటి పట్టాల పేరిట గుట్టలను మాయం చేశారు. ప్రస్తుతం మండలంలోని తిమ్మసముద్రం గ్రామ పంచాయతీ కొత్తపల్లి నుంచి బట్టరాజుగారిపల్లెకు వెళ్లే రహదారిలో మొరంగుట్ట, గుండాలొంక గుట్టలను స్థానికులు చదును చేసి ఆక్రమణకు పాల్పడ్డారు. సుమారు మూడు ఎకరాలు ఎక్స్‌కవేటర్‌తో చదును చేసినా అధికారులు అక్రమార్కులపైన ఎటువంటి చర్యలు తీసుకోలేదు. రాతిచెరువు ఆక్రమణలకు అంతేలేకుండా పోయింది. రాయవరం గ్రామ పంచాయతీ జంగంపల్లి పరిధిలోని చిన్నపరెడ్డికుంట, కుడుమువాండ్లపల్లె సమీపంలోని సన్యాసికుంట ఆక్రమణలకు గురయ్యాయి. ఉపాధి పనుల్లో భాగంగా నీటి నిల్వల కోసం తవ్విన ఇంకుడుగుంతలను సైతం పూడ్చివేసి ఆక్రమించారు. గత ప్రభుత్వంలో ఈ ప్రభుత్వంలో కొంతమంది మామిడి మొక్కలు నాటారు. ఈ రెండు కుంటలపైన కూటమి నాయకులు ఫిర్యాదు చేసినా ఎటువంటి ఫలితం లేకుండాపోయింది. రాయచోటి ప్రధాన రహదారిలో రాచంవాండ్లపల్లె తూర్పు భాగాన లక్షల విలువ చేసే గుట్ట, ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి బోరు వేశారు.



ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసిన ఫారంపాండ్

చర్యలు తీసుకుంటాము..

కుంట ఆక్రమణలకు గురైందని రెవెన్యూ శాఖ మంత్రికి, అధికారులకు ఫిర్యాదు దారులు చేసిన ఫిర్యాదు అందింది. కొలతలు వేసి ఎంత ఆక్రమణలో ఉందో పై అధికారులకు నివేదిక అందజేస్తాము. ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటాము.

- దైవాదీనం, తహసీల్దార్, సుండుపల్లె

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్ చామకూరి శ్రీధర్, జేసీ ఆదర్శ్ రాజేంద్రన్ తదితరులు



ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకం

● ఓటు వేయడం పౌరుల బాధ్యత : కలెక్టర్ చామకూరి శ్రీధర్

రాయచోటి టౌన్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): ప్రజాస్వామ్య విలువలను కాపాడుకునేందుకు ఓటు హక్కు కీలకమని, ఓటు వేయడం పౌరుల హక్కు మాత్రమే కాదు బాధ్యత కూడా అని కలెక్టర్ చామకూరి శ్రీధర్ తెలిపారు. శనివారం 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి కలెక్టర్ బంగ్లా వరకు జరిగిన ఓటర్ల దినోత్సవ ర్యాలీలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1950 జనవరి 25న భారతదేశ ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిన తేదీని జాతీయ ఓటర్ల దినోత్సవంగా జరుపుకుంటున్నామని ప్రజాస్వామ్యానికి వెన్నెముకగా నిలిచే పౌరులందరి భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఈ సంవత్సరం ఓటు హక్కుకు సమానమైనది ఏదీ లేదు నేను కచ్చితంగా ఓటు వేస్తాను అనే థీమాతో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. అనంతరం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న పౌరులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డీఆర్వో మధుసూదన్‌రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్ ఎట్ హోమ్‌కు జిల్లా నుంచి ఇద్దరు

● ప్రముఖ రచయిత వేంపల్లె అబ్దుల్‌ఖాదర్

● మదనపల్లెకు చెందిన టాపర్ విద్యార్థిని తహూర్ సమర్



అబ్దుల్ ఖాదర్



తహూర్ సమర్

కలికిరి, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): అమరావతిలో ఆదివారం జరిగే రిపబ్లిక్ వేడుకల అనంతరం గవర్నర్ భవన్‌లో జరిగే ఎట్ హోమ్ కార్యక్రమానికి కలికిరికి చెందిన ప్రముఖ రచయిత, రాష్ట్ర అధికార భాషా సంఘం మాజీ సభ్యుడు వేంపల్లె అబ్దుల్ ఖాదర్‌కు ఆహ్వానం అందింది. స్థానిక తహసీల్దారు మహేశ్వరీబాయి కలెక్టరు ద్వారా గవర్నర్ కార్యాలయం పంపిన ఆహ్వానాన్ని ఆయనకు శనివారం అందజేశారు. బహుముఖ ప్రజ్ఞత కలిగిన వ్యక్తుల కేటగిరీలో అబ్దుల్ ఖాదర్ ఆహ్వానం అందుకున్నారు. ఆదివారం సాయంత్రం 4.30గంటలకు గవర్నర్ భవన్‌లో ఎట్ హోమ్ కార్యక్రమం జరగనుంది. కాగా జిల్లాలో కేవలం ఇరువురికి మాత్రమే గవర్నర్ ఎట్ హోమ్ కార్యక్రమంలో పాల్గొనే అరుదైన అవకాశం దక్కింది. మదనపల్లెకు చెందిన ఎస్.రియాజ్ ఆలీ కుమార్తె ఎస్. తహూర్ సమర్‌కు కూడా గవర్నర్ కార్యాలయం నుంచి ఆహ్వానం అందింది. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థిని టాపర్ విద్యార్థుల కేటగిరీలో ఈ అవకాశం దక్కించుకుంది.

కస్తూర్బాలో సామాజిక తనిఖీ బృందం

● ముమ్మరంగా సోషల్ ఆడిట్

ములకలచెరువు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): ములకలచెరువు సమీపంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో సామాజిక తనిఖీ ముమ్మరంగా జరుగుతోంది. ఇందులో భాగంగా శనివారం రాష్ట్ర స్థాయి పర్యవేక్షకుడు లోకేశ్వర్‌రెడ్డి పాఠశాలలో తనిఖీలు చేపట్టారు. స్టాక్ రూం, కోడి గుడ్ల పరిమాణం, బియ్యం నాణ్యత, విద్యార్థులకు అందిస్తున్న మందులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని మొత్తం 68 పాఠశాలల్లో సోషల్ ఆడిట్ నిర్వహిస్తున్నారన్నారు. ఈ ఆడిట్‌లో మొత్తం స్టాకు, పిల్లలు, టీచర్ల హాజరు, మౌలిక సదుపాయాలు, భోజనం నాణ్యత, విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు తదితర అంశాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. కస్తూర్బా విద్యాలయంలో జరిగిన సామాజిక తనిఖీ వివరాలను సోమవారం జరిగే తల్లిదండ్రుల సమావేశంలో వెల్లడిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి సుబ్బారావు, పాఠశాల ఎస్‌వో శిల్ప తదితరులు పాల్గొన్నారు.



బియ్యం నాణ్యతను పరిశీలిస్తున్న రాష్ట్ర స్థాయి పర్యవేక్షకుడు లోకేశ్వర్‌రెడ్డి

సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్‌లో కలకడ మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టు



సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్‌లో జిల్లా విద్యార్థుల ప్రతిభ

● పుదుచ్చేరి స్పీకర్, మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్న విద్యార్థులు

రాయచోటి టౌన్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్‌లో జిల్లాలోని కలకడ విద్యార్థులు మహమ్మద్ సుహేల్, రెహాన్‌లు గ్రూపు విభాగంలో మొదటి స్థానం కైవసం చేసుకున్నారని జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్‌రెడ్డి శనివారం తెలిపారు. పుదుచ్చేరిలోని ఓల్డ్ ఫోర్డ్ గ్రౌండ్‌లో ఈనెల 20 నుంచి 25వ తేదీ వరకు నిర్వహించిన సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్‌లో దక్షిణ భారతదేశానికి చెందిన 8 రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులు 270 ప్రాజెక్టులను ప్రదర్శించారన్నారు. అందులో భాగంగానే అన్నమయ్య జిల్లా పరిధిలోని కలకడ మండల ఏపీ మోడల్ స్కూల్‌కు చెందిన సుహేల్, రెహాన్‌లు ప్రదర్శించిన బయోఎంజైన్స్ అనే ప్రాజెక్టు గ్రూపు విభాగం నుంచి దక్షిణ భారతదేశ సైన్స్ ప్రదర్శనలో మొదటి స్థానంలో నిలిచిందన్నారు. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన విద్యార్థులు పుదుచ్చేరి అసెంబ్లీ స్పీకర్ సెల్వం, విద్యాశాఖ మంత్రి చేతుల మీదుగా రూ.2 వేల నగదుతో పాటు, మెమెంటో, ప్రశంసాపత్రాలను అందుకున్నారని తెలిపారు. సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్‌లో మొదటి స్థానం సాధించిన ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు సుహేల్, రెహాన్‌లకు సుమతి గైడ్ టీచర్‌గా వ్యవహరించారు. సైన్స్ ప్రాజెక్టుల ప్రదర్శనలో దక్షిణ భారతదేశ స్థాయిలో అన్నమయ్య జిల్లా కీర్తి పతాకాన్ని ఎగురవేసిన విద్యార్థులను, గైడ్ టీచర్‌ను జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రమణ్యం, ఉప విద్యాశాఖాధికారి శివప్రకాశ్‌రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ మలామ్‌షావలి అభినందించారు.



పుదుచ్చేరి స్పీకర్ సెల్వం, విద్యాశాఖ మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న సుహేల్, రెహాన్

మార్కెట్ కమిటీల రిజర్వేషన్లు ఖరారు

రాయచోటి (కలెక్టరేట్), జనవరి 25 : జిల్లాలో మార్కెట్ కమిటీ చైర్మన్ పదవులకు రిజర్వేషన్లు ఖరారు చేస్తూ కలెక్టర్ చామకూరి శ్రీధర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో ఆరు నియోజకవర్గాలకు గాను పది మార్కెట్ కమిటీలకు పదవులు దక్కనున్నాయి. ఇందులో రాజంపేట ఎస్టీ జనరల్, రైల్వేకోడూరు ఓసీ మహిళ, రాయచోటి బీసీ జనరల్, లక్కిరెడ్డిపల్లి ఓసీ జనరల్, మదనపల్లి ఓసీ మహిళ, వాల్మీకిపురం ఓసీ జనరల్, కలికిరి ఎస్సీ మహిళ, పీలేరు బీసీ జనరల్, ములకలచెరువు ఎస్సీ మహిళ, అంగళ్లు బీసీ మహిళకు పదవులు దక్కనున్నాయి.

ఆదర్శ పంచాయతీ అవార్డు అందుకున్న సర్పంచ్

● గణతంత్ర ఉత్సవాల్లో పాల్గొననున్న సంయుక్త



రైల్వేకోడూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): దేశంలోనే ఆదర్శ పంచాయతీగా ఎంపికైన మైసూరివారిపల్లె సర్పంచ్ కారుమంచి సంయుక్త ఢిల్లీలో శనివారం రాత్రి ఆదర్శ పంచాయతీ అవార్డును కేంద్ర మంత్రుల చేతుల మీదుగా అందుకుంది. శనివారం కేంద్ర మంత్రుల నివాసాల వద్ద ఉన్న ప్రాంగణంలో ఆదర్శ పంచాయతీల సర్పంచులకు అభినందన సభను కేంద్ర పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సభలో సర్పంచ్ కారుమంచి సంయుక్త మాట్లాడుతూ తన భర్త మాజీ సైనికుడు అని, ఆయన మైసూరివారిపల్లె పంచాయతీకి సర్పంచ్ కావాలని కలలు కన్నారని తెలిపారు. అయితే తన భర్త రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఇక రాజకీయాలు వద్దు అని అనుకున్న సమయంలో గ్రామస్తుల సహకారంతో జనసేనాని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ను ఆదర్శంగా తీసుకుని జనసేన మద్దతు సర్పంచ్‌గా విజయం సాధించానని తెలిపారు. పంచాయతీకి పవన్‌కళ్యాణ్ వచ్చి సభ ఏర్పాటు చేసి వరాలు కురిపించారని గుర్తు చేశారు. తమ పంచాయతీలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. అనంతరం కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు తమ పంచాయతీకి ఇటు గ్రామస్తులు, అటు అధికారులు సహకరిస్తున్నారని తెలిపారు. పంచాయతీని పవన్‌కళ్యాణ్, జనసేన ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి, కూటమి నాయకుల సహకారంతో మరింత అభివృద్ధి పథంలోకి తీసుకుపోయేందుకు కృషి చేస్తామని తెలిపారు. కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్‌రంజన్‌సింగ్, కేంద్ర పంచాయతీరాజ్ శాఖ సహాయ మంత్రి ఎస్‌పీ సింగ్‌భగేల్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు. కాగా నేడు ఢిల్లీలో జరిగిన గణతంత్ర ఉత్సవాల్లో సర్పంచ్ పాల్గొననుంది.

బంగారు మోసంలో.. సీఈవో, అప్రైజర్ పాత్ర

● ఇనుము పెట్టినా డబ్బులు ఇస్తారా?

● అధికారులను ప్రశ్నించిన ఖాతాదారులు

● కొనసాగుతున్న విచారణ.. రూ.8 లక్షల రికవరీ

మదనపల్లె, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): తంబళ్లపల్లె మండలం కన్నెమడుగు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (సింగిల్‌విండో)లో జరిగిన బంగారు మోసంలో సీఈవో భాస్కర్‌రెడ్డి సూత్రధారిగా, అప్రైజర్ పాత్రధారుడిగా అధికారులు భావిస్తున్నారు. నకిలీ, పర్సెంటేజ్ తక్కువగా ఉన్న బంగారాన్ని సహకార సొసైటీలో పెట్టి అక్రమాలకు పాల్పడుతున్న వైనాన్ని 'బంగారు మోసం' అనే శీర్షికతో ఈనెల 22న కథనం వెలువడింది. దీనిపై స్పందించిన డీసీసీబీ సీఈవో మనోహర్‌గౌడ్ పుంగనూరు డీసీసీబీ బ్రాంచీ నోడల్ అధికారి సోమశేఖర్‌రెడ్డిని విచారణాధికారిగా నియమించారు. అలాగే జిల్లా సహకారశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక సహకార శాఖ సబ్‌డివిజనల్ అధికారి శ్యామ్‌ప్రకాష్‌రెడ్డిలు మూడురోజులుగా విచారణ చేస్తున్నారు. బ్యాంకులో మొత్తం 19 మంది ఖాతాల పేరున రూ.37 లక్షలు రుణం తీసుకున్నట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. అనంతరం బంగారంపై రుణం తీసుకున్న ఖాతాదారులను సొసైటీకి పిలిపించి తమదైన శైలిలో విచారించారు. ఈ క్రమంలో సొసైటీలో అప్రైజర్‌గా పనిచేస్తున్న కృష్ణమాచారి ఈ వ్యవహారాన్ని ఒప్పుకున్నట్లు విచారణాధికారి శ్యామ్‌ప్రకాష్‌రెడ్డి ఆంధ్రజ్యోతికి తెలిపారు. అయితే అప్రైజర్ వాదన మరో విధంగా ఉంది. సీఈవో, బ్యాంకు సిబ్బంది సూచనల మేరకు వాళ్ల డబ్బులు ఇస్తేనే, తాను బంగారం తీసుకొచ్చినట్లు చెబుతున్నాడు. అలాగే టచ్ తక్కువగా ఉందని నేను ముందుగా సీఈవోకు చెప్పినా అదంతా మేము చూసుకుంటామని ఖాతాదారుల వద్ద లోను పెట్టించారని తెలిపాడు.

'ఇందులో మా ప్రమేయం లేదని, బంగారం ఇచ్చి, సొసైటీ బ్యాంకులో రుణం కూడా అప్రైజరే తీయించారని' ఖాతాదారులు చెబుతున్నారు. అలాగే తాను తక్కువకు కొనుగోలు చేసిన బంగారాన్ని మరింత తక్కువకు మీకు ఇస్తానని, మీరెవరూ నాకు ఇప్పటికిప్పుడే డబ్బు ఇవ్వాల్సిన పనిలేదని సూచించాడు. అదే బంగారాన్ని సొసైటీలో పెట్టించి రుణం ఇప్పిస్తానని, ఆ డబ్బులు నాకు ఇస్తే సరిపోతుందని, డబ్బులు ఉన్నప్పుడు మీరు బ్యాంకు నుంచి బంగారం రిలీజ్ చేసుకుంటే, మీకూ కొంతభాగం బంగారు, ఇప్పుడు కొంత డబ్బులు మిగులుతుందని ఆశ చూపాడని' చెబుతున్నారు. దీంతో అప్రైజర్ సంప్రదించిన వారంతా అందుకు ఓకే చెప్పడంతో వీరంతా బంగారు మాయకు తెరలేపినట్లు తెలుస్తోంది. ఉదాహరణకు తీసుకుంటే...రూ.లక్ష విలువ చేసే బంగారాన్ని రూ.70 వేల వరకు ఇచ్చేలా ఒప్పందం కుదుర్చుకుంటారు. సాధారణంగా బంగారంపై రుణం ఇవ్వాలంటే 75 శాతం గోల్డ్ పర్సెంటేజీ ఉండాలి. కానీ ఇక్కడ తాకట్టు పెట్టిన బంగారం 50 శాతం నుంచి 55 శాతానికి మించీ లేదు. అలాంటి బంగారానికి అర్హత లేకపోయినా..రుణం ఇవ్వగా, అది కూడా పూర్తి పర్సెంటేజీ ఉన్నట్లు చూపించారు. అప్రైజర్ ఒకరి వల్లే ఈ స్కామ్ జరగలేదని, అప్రైజర్ ఆరోపిస్తున్నట్లు సీఈవో పాత్రపై కూడా అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

మాదే కాదు..మీది కూడా తప్పే..

తక్కువ పర్సెంటేజి ఉన్న బంగారాన్ని సొసైటీలో ఎలా తాకట్టు పెడతారని విచారణ అధికారులు ఖాతాదారులను ప్రశ్నించారు. ఈ క్రమంలో బ్యాంకును మోసగించారని, మీపై కేసులు పెడతామని, వెంటనే రిలీజ్ చేసుకోవాలని సూచించారు. మీరు ఇప్పటికిప్పుడే అంటే అంత డబ్బులు ఎలా తెస్తామని ఖాతాదారులు ఎదురు తిరిగారు. మేం ఇనుము తెచ్చి పెట్టినా..మీరు డబ్బులు ఇచ్చేస్తారా? అంటూ అధికారులను ఎదురు ప్రశ్నించారు. మాదే తప్పని ఎలా చెబుతారని అడిగారు. బంగారు శాతం ఎంత వుంది? అసలు అది బంగారమా? కాదా? అనే విషయం తెలుసుకోకపోవడం ఎవరిది తప్పని ఎదురు తిరగడంతో అధికారులు కూడా కాస్తా తగ్గినట్లు తెలిసింది. దీనిపై ఖాతాదారులకు బ్యాంకు విచారణ అధికారులు మరోప్రశ్న సంధించారు. పర్సెంటేజి తక్కువగా ఉన్న బంగారాన్ని మీకు తక్కువ ధరకు ఇస్తానని, మార్కెట్ ధరకు రెకమెండ్ చేస్తానని ముందుగా అప్రైజర్ చెప్పినా..మీరు వద్దనకుండా బ్యాంకులో ఎలా తాకట్టు పెట్టారని ప్రశ్నించారు. చివరకు తప్పొప్పులు ఎవరివన్న విషయాన్ని ప్రస్తుతానికి పక్కన పెట్టిన అధికారులు రికవరీపై దృష్టి పెట్టారు. ఇందులో భాగంగా మూడు రోజులుగా ఏడుగురి నుంచి గోల్డ్ రిలీజ్ చేయించి రూ.8 లక్షల మేర రికవరీ చేసినట్లు చెబుతున్నారు. ఖాతాదారులకు కొంత గడువు ఇచ్చి అంచెలంచెలుగా మిగిలిన వాటిని కూడా రిలీజ్ చేయించే పనిలో ఉన్నారు. తక్కువ ధరకు బంగారం వస్తోందని, పైగా ఇప్పటికిప్పుడు చేతి నుంచి పైసా కూడా చెల్లించాల్సిన పని లేకపోవడంతో వీరంతా ముందుకొచ్చినట్లు చెబుతున్నారు. ఇందులో భాగంగా ఒకరే నాలుగైదు లాట్లు తాకట్టు పెట్టినట్లు తెలిసింది. మొదట్లో గ్రాము రూ.4,500 ఇవ్వగా, బంగారం ధరలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ఖాతాదారులు రెన్యువల్ చేసి అదనంగా డబ్బులు తీసుకెళ్లారు. అదనపు సొమ్ములు ఇచ్చేటప్పుడు తన ప్రమేయం లేదని ఆచారి చెబుతున్నారు. ఇదంతా తనపై ఒత్తిడి తెచ్చి చేయించారని, తాను బ్యాంకుకు వెళ్లడం ఎప్పుడో మానేశానని, అప్పుడప్పుడు సీఈవో రమ్మంటేనే వెళుతున్నట్లు అప్రైజర్ తెలిపారు.



సొసైటీలో విచారణ చేస్తున్న అధికారులు శ్యామ్‌ప్రకాశ్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి

చేయి.. చేయి కలిపారు..

చెరువుకు జలకళ తెచ్చారు

● సాగునీటి సంఘ సభ్యుల కృషి ● పుష్కలంగా సాగునీరు ● రైతుల కళ్లల్లో ఆనందం



చెరువులో చేరిన నీరు



ఆయకట్టు భూములను సాగుకు సిద్ధం చేస్తున్న రైతులు

పెనగలూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : సాగు నీటి సంఘం సభ్యులందరూ చేతులు కలిపారు. గండ్లుపడి ఎండిపోయిన చెరువుకు సొంత నిధులు వెచ్చించి మళ్లీ జలకళ రప్పించారు. నాలుగేళ్ల క్రితం అన్నమయ్య డ్యాం తెగిపోయినపుడు ఆ నీరంతా పెనగలూరు చెరువుకు చేరడంతో ఆ చెరువు కట్టకు మూడు చోట్ల పెద్ద గండ్లు పడ్డాయి. దాంతో చెరువు నీటి నిల్వ సామర్థ్యాన్ని పూర్తిగా కోల్పోయింది. చెరువు కట్టపై ఉన్న రోడ్డు కూడా తెగిపోవడంతో పెనగలూరు నుంచి కేసీపల్లె, ఎన్ఆర్‌పురం, పల్లంపాడు, చుక్కాయపల్లె, చాపరేపల్లె రాకపోకలు ఆగిపోయాయి. దీంతో అప్పటి వైసీపీ ప్రభుత్వయం కట్టకు పడిన గండ్లను తాత్కాలికంగా పూడ్చి ఆయా గ్రామాలకు రాకపోకలను పునరుద్ధరించారు. నాటి నుంచి నేటివరకు పెనగలూరు చెరువుకట్టకు శాశ్వత మరమ్మతులు చేయలేదు. ఎప్పుడు చేస్తారో చేయరో కూడా తెలియదు. ఈ పరిస్థితిని గమనించిన సాగునీటి సంఘం అధ్యక్షుడు అబ్బినేని రామసుబ్బానాయుడు, సభ్యులు, చెరువునిండా నీటిని నింపకపోయినా పర్వాలేదని, సగం చెరువు అయినా నింపగలిగితే, కనీసం 30 శాతం ఆయకట్టు సాగుతోపాటు, పశుపక్ష్యాదులకు పుష్కలంగా తాగునీరు, పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెరుగుతాయని భావించారు. తమ కుటుంబ సభ్యుల సహకారంతో 50 వేల రూపాయలు సొంత నిధులు వెచ్చించి సిద్దవరం సమీపంలోని చెయ్యేరులో వృథాగా పోతున్న నీటికి ఇసుకతో అడ్డుకట్ట వేసి, ఆ నీటి తూములగుండా పెనగలూరు చెరువుకు మళ్లించేందుకు వీలుగా లోతుగా కాలువలు తవ్వించారు. దీనివల్ల చెయ్యేరు నీరు పెనగలూరు చెరువుకు చేరింది. చెయ్యేటిలో ఊటనీరు పారినంతకాలం చెరువుకు మళ్లిస్తూనే ఉంటామని సాగునీటి సంఘం సభ్యులు తెలుపుతున్నారు.

రైతు ఆనందంగా ఉంటే చాలనుకున్నా



సాగునీటి సంఘాలతో చెరువులు, కుంటలు, కాలువలు అభివృద్ధి చెందుతాయని ప్రభుత్వం భావించింది. ప్రభుత్వ నమ్మకం వమ్ము కాకూడదని, అధ్యక్షునిగా నన్ను ఎన్నుకున్న రైతుల విశ్వాసం పదిలంగా ఉండాలని సంఘ సభ్యుల సహకారంతో సొంత నిధులు వెచ్చించి పెనగలూరు చెరువుకు చెయ్యేరు నీటిని రప్పించగలిగాను. ఆయకట్టు రైతుల కళ్లల్లో ఆనందం చూస్తే చాలా సంతోషంగా ఉంది.

- అబ్బినేని రామసుబ్బానాయుడు, నీటిసంఘం అధ్యక్షుడు

చేతినిండా పని దొరుకుతుంది



పెనగలూరు చెరువు పూర్తిగా ధ్వంసమైనప్పటి నుంచి నేటివరకు పెనగలూరు చెరువులో చుక్కనీరు కూడా లేదు. ఆయకట్టు భూముల్లో కంపచెట్లు దర్శనమిస్తున్నాయి. ఈ యేడు చెరువుకు నీరు రావడంతో ఆయకట్టు రైతులు తమ భూములను సాగుకు సిద్ధం చేసుకుంటున్నారు. దీంతో వ్యవసాయ కార్మికులకు చేతినిండా పని దొరుకుతుంది.

-యాకసిరి హరి, వ్యవసాయ కూలీ, ఎస్టీ కాలనీ

గంగమ్మ ఆలయానికి రూ.12.56 లక్షల ఆదాయం

లక్కిరెడ్డిపల్లె, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): స్థానిక గంగమ్మ దేవస్థానం పరిధిలో తలనీలాల సేకరణ తదితర హక్కులకు దేవదాయ ధర్మదాయ శాఖ వారి ఆధ్వర్యంలో వేలం నిర్వహించారు. కొబ్బరి కాయల విక్రయం 6,15,000 విడిదినాల్లో షామియానా ఏర్పాటుకు 1,40,000 , తలనీలాల సేకరణ హక్కులను రూ. 5,12,000లకు పాడుకున్నట్లు ఈవో శ్రీనివాసులు తెలిపారు. వీటి ద్వారా ఆలయానికి 12,56,000 ఆదాయం వచ్చినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు

నేడు ఖురాన్ షావలి దర్గా ఉరుసు

చిట్వేలి, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో ఆదివారం ఖురాన్ షావలి దర్గా ఉరుసు నిర్వహించనున్నట్లు ముస్లిం మత పెద్దలు శనివారం తెలియజేశారు. 450 సంవత్సరాల చరిత్ర కలిగి ఈ దర్గా ఉరుసులో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

పాత మదరసాలో ఆయుర్వేద వైద్య కేంద్రం

సిద్దవటం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : మదరసా ఆధ్వర్యంలో వైద్యం అందించేందుకు చర్యలు తీసుకుంటామని మదరసా అధ్యక్షుడు అబ్దుల్ సుబహాన్ తెలిపారు. శనివారం ఒంటిమిట్ట మండలం రాచపల్లెలోని పాత మదరసాలో పేదలకు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత మదరసా భవనంలో ఆయుర్వేద వైద్య కేంద్రం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

పెనగలూరు ఏపీవోగా ఉమామహేశ్వర్‌రావు

పెనగలూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : పెనగలూరు మండల ఉపాధిహామీ ఏపీవోగా కోటపాటి ఉమామహేశ్వర్‌రావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెనగలూరు మండలంలో తాను రెండో దఫా ఏపీవోగా చేరినట్లు తెలిపారు. 2014 నుంచి 2019 వరకు ఇక్కడ పనిచేశానన్నారు. కూలీలకు పనులు కల్పించడం, సకాలంలో బిల్లులు చెల్లించడం వంటి కార్యక్రమాలు త్వరితగతిన చేపడుతానన్నారు.

PUBLIC NOTICE

Under instructions from my client M/s Shriram Finance Limited, RAYACHOTY Branch. I issue the following notice. My client company intends to grant a loan facility to **Shaik Hasan Basha** S/o **Shaik Mahammad Zakariya,** R/o. D.No. 10/123-1, Mahaboob Basha Street, Rayachoty Town, Post & Mandal, Annamayya District under equitable mortgage by way of deposit of title deeds in respect of the schedule mentioned property. Hence the public at large, banks, financial institutions or any individual money lenders are hereby informed that if any objections regarding the said loan, the public shall inform in writing within Five days from the date of this notice for the below mentioned schedule property, otherwise it shall be deemed that there are no objection from anybody and any objections received after Five days will not binding upon my client's company for the below schedule property.
SCHEDULE OF PROPERTY:-Annamayya Dist. erstwhile YSR Kadapa District, Rayachoty sub. Reg. Dist. Rayachoty Mandal at Masapeta Village Polam in **Sy. No. 4/1A1,** an extent of **80 Square Yards** out of Ac. 16-81 cents house bearing D.No. 10/123-F-1 Bounded by: East – Site of Rahamath Jan, West - Site of Shaik Saheb Peer, North - 8 cubits / 12 feets width Rasta, South - Land of Hazi Subhedar Measuring : East - West (Width) = 15 feets, North - South (Length) = 48 feets. R.C.C. building with doors, door frames, windows, almaras and all fittings attached to the building with easementary right.(Property covered under registered sale deed No. 14860/2024)
C. SUNIL KUMAR REDDY, B.A., B.L., ADVOCATE, Rayachoty, 9441738746

PUBLIC NOTICE

Under instructions from my client M/s Shriram Finance Limited, RAYACHOTY Branch. I issue the following notice. My client company intends to grant a loan facility to **Shaik Ahammad Basha** S/o **Shaik Khaja Sab,** R/o. D.No. 33/108-C, Mahaboob Basha Street, Rayachoty Town, Post & Mandal, Annam-ayya District under equitable mortgage by way of deposit of title deeds in respect of the schedule mentioned property. Hence the public at large, banks, financial institutions or any individual money lenders are hereby informed that if any objections regarding the said loan, the public shall inform in writing within Five days from the date of this notice for the below mentioned schedule property, otherwise it shall be deemed that there are no objection from anybody and any objections received after Five days will not binding upon my client's company for the below schedule property.
SCHEDULE OF PROPERTY:-Annamayya Dist. erstwhile YSR Kadapa District, Rayachoty sub. Reg. Dist. Rayachoty Village Polam in **Sy. No. 813,** an extent of **61 1/4 Square Yards** house bearing D.No. 33/108-C at Mahaboob Basha Street, Bounded by: East – 12 feets width Rasta, West - 12 feets width Rasta, North - House gifted to Shaik Anwar Basha, South - Site of Mahaboob Basha S/o Hussain Peera Measuring : East - West (Length) = 52 1/4 feets, North - South (Width) = 10 1/2 feets. R.C.C. building with doors, door frames, windows, almaras and all fittings attached to the building with easementary right.(Property covered under registered sale deed No. 1855/2013)
C. SUNIL KUMAR REDDY, B.A., B.L., ADVOCATE, Rayachoty, 9441738746

అభివృద్ధి పనులు వేగవంతం

● ఎమ్మెల్యే అరవ శ్రీధర్

రైల్వేకోడూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతమయ్యాయని జనసేన రైల్వేకోడూరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ తెలిపారు. శనివారం రైల్వేకోడూరు పట్టణంలోని జగడంపల్లెలో రూ. 10 లక్షలతో సిమెంట్ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వేకోడూరు, ఓబులవారిపల్లె, పుల్లంపేట, చిట్వేలి, పెనగలూరు మండలాల్లో అవసరమైన ప్రాంతాల్లో సిమెంట్ రోడ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. కోడూరు-వెంకటగిరి రోడ్డు పరిశీలనలో ఉందన్నారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్‌కు విన్నవించామని తెలిపారు. ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడమే ధ్యేయంగా పని చేస్తున్నామని తెలిపారు. ఐదేళ్ల కాలంలో అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తామని తెలిపారు. సంక్షేమ పథకాలను ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తామని తెలిపారు. దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని పోతు న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సిమెంట్ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అరవ శ్రీధర్

క్రీడాస్ఫూర్తిని చాటాలి

పుల్లంపేట: క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని ప్రభుత్వ విప్, రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ సూచించారు. టి.కమ్మపల్లె పంచాయతీ టి.బలిజపల్లెలో ముక్కా సాయివికాస్‌రెడ్డి సహకారంతో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో టి.బలిజపల్లె జట్టు విన్నర్స్‌గాను, గాదెల జట్టు రన్నర్స్‌గా నిలవడంతో వారికి షీల్డుతో పాటు ప్రైజ్ మనీ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌నాయుడు, దగ్గుపాటి రవినాయుడు, బత్తిన వేణుగోపాల్‌రెడ్డి, జనసేన నాయకులు పసుపులేటి రమణ, కుప్పాల మల్లి ఈశ్వర్‌రాయల్, సురేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై బాలికలకు అవగాహన అవసరం



సదస్సులో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి ఈ. ప్రసన్న

రాయచోటిటౌన్, జనవరి 25(ఆంధ్రజ్యోతి): బాలికలకు చట్టాలపై అవగాహన చాలా అవసరమని రాయ చోటి కోర్టు సీనియర్ సివిల్ జడ్జి ఈ. ప్రసన్న తెలిపారు. శనివారం పట్టణంలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి ప్రసన్న మాట్లాడుతూ బాలికలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. గుడ్ టచ్.. బ్యాడ్ టచ్ గురించి తెలుసుకోవాలన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లల ఆలోచనలను గమనించాలని సూచించారు. అనంతరం న్యాయవాది మంద నాగేశ్వరరావు మాట్లాడుతూ మనం నివసించే ప్రాంతాలు, ఆడుకునే స్థలాలు, ప్రయాణించే మార్గాలు, అన్ని చోట్ల ఆడపిల్లలు హుందాతనంగా గౌరవంగా ఉండే విధంగా ప్రణాళిక వేసుకొని నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది తుమ్మల నాగరాజ, హరీశ్, పాఠశాల ఇన్‌చార్జి హెడ్మాస్టర్ షమీం, అంజుమ్, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

రైల్వేకోడూరు రూరల్: మహిళలకు చట్టాలపై అవగాహన ఉండాలని రైల్వేకోడూరు జూనియర్ సివిల్ జడ్జి పి.జె. తేజ సాయి తెలిపారు. శనివారం విధాన్ సే సమాధాన్, జాతీయ మహిళా కమిషన్, జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని మండల కార్యాలయంలో మహిళలకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు న్యాయపరమైన సమస్యల పరిష్కారం కోసం ఉచిత హెల్ప్ లైన్ 15100 ఫోన్ చేసి సమస్యను వివరిస్తే వీలైనంత త్వరగా న్యాయ సహాయం అందుతుంద న్నారు. వరకట్న వేధింపులు, గృహ హింస, లైంగిక వేధింపులు చట్టాలపై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు ఏ.వెంకట రామ రాజు, బి.వి.రామయ్య, ఎంపీడీవో నాగార్జున, వెలుగు అధికారి వసుంధర తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలు అరికట్టండి

సిద్దవటం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ స్థలాల్లో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నా రెవెన్యూ యంత్రాంగం పట్టించుకోవడం లేదని స్థానికులు బొడిచెర్ల రమణ, రఘు, గురుమోహన్, రమణ, నరసింహులు తదితరులు వాపోతున్నారు. మండల కేంద్రంలోని శాఖరాజుపల్లెలోని సర్వేనంబరు 427/1లో 80 సెంట్లలో అక్రమంగా భవనాలు నిర్మిస్తున్నారని వెంటనే రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా మండల మాజీ అధ్యక్షుడు సామా శ్రీనివాసులు మాట్లాడుతూ ఆరు నెలలుగా ప్రభుత్వ స్థలంలో అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారని, రెవెన్యూ సిబ్బందికి ఇదివరకే ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. ఈ విషయంపై స్థానిక ఇన్‌చార్జి తహసీల్దారు మాధవీలత మాట్లాడుతూ ఆ స్థలాన్ని తమ సిబ్బంది పరిశీలించామని, ఆక్రమణకు గురైనట్లు తేలితే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తామన్నారు.

వాహనాల తనిఖీ

నందలూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): వాహనాల తనిఖీల్లో భాగంగా శనివారం ఏఎస్ఐ సుబ్బరాయుడు వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. అరవపల్లె ఆర్ అండ్ బి బంగ్లా దగ్గర ఆయన వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హెల్మెంట్ లేకుండా ప్రయాణించడం ప్రమాదమని, లైసెన్స్, ఆర్సీ, ఇతర పేపర్లు తప్పక కలిగి ఉండాలన్నారు. 18 ఏళ్ల లోపు వయసు వారు ద్విచక్ర వాహనాలు నడపరాదని సూచించారు. సరైన పత్రాలు లేనివారికి జరిమానాలు విధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

సిద్దవటం: మండల కేంద్రంలోని బస్టాండు కూడలిలో శనివారం ఒంటిమిట్ట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బాబు వాహనాలు తనిఖీ చేశారు. ఒంటిమిట్ట ఎస్ఐ శివప్రసాద్ పాల్గొన్నారు.

వెంకటేశ్వరాలయంలో గుత్తి సీఐ పూజలు

గాలివీడు, జనవరి25(ఆంధ్రజ్యోతి): పెద్దూరు బ్రాహ్మణవీధిలో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని శనివారం అనంతపురం జిల్లా గుత్తి సీఐ బసవరాజు వెంకటేశ్వరాజు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు ఆలయ కమిటీ సభ్యులు సాదరంగా స్వాగతం పలికి అర్చనలు చేయించారు. శిథిలావస్థలో ఉన్న ఆలయాన్నిపునరుద్ధరినందుకు కమిటీ సభ్యులను అభినందించారు.

భూకబ్జాలకు పాల్పడితే చర్యలు

సిద్దవటం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : ఒంటిమిట్ట, సిద్దవటం మండలాల్లో ప్రభుత్వ భూములు, నిరుపేదల ఇళ్లపట్టాల స్థలాలు అన్యాక్రాంతం చేస్తే కఠినచర్యలు తప్పవని ఒంటిమిట్ట సీఐ బాబు హెచ్చరించారు. సిద్దవటం పోలీసుస్టేషన్‌లో శనివారం ఆయన మాట్లాడుతూ ఎస్పీ జీవీ అశోక్ కుమార్ సూచన మేరకు ఓపెన్ డ్రింక్, డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు గ్రామాల్లో ఘర్షణ వాతావరణం, అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి మండల ఎస్ఐ శివప్రసాద్, స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ పదవికి పోటాపోటీ..



వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం

సిద్దవటం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : ఒంటిమిట్ట, సిద్దవటం మండలాల పరిధిలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవి కోసం కూటమి నాయకుల్లో పోటా పోటీ నెలకొంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపు ఏడు మాసాలు దాటినా సిద్దవటంలోని వ్యవసాయ మార్కెట్ యార్డుకు ఇప్పటికీ పాలకవర్గం ఏర్పాటు కాలేదు. కాగా, ఈ కమిటీ ఛైర్మన్ పదవిపై అటు ఒంటిమిట్ట, సిద్దవటం మండలాలకు చెందిన బలిజ, యాదవ, రెడ్డి సామాజిక వర్గాలకు చెం దిన సుమారు 10 మంది పోటీలో ఉన్నట్లు తెలిసింది. గతంలో ఈ పదవిని ఎస్సీ, రెడ్లు తదితర సామాజిక వర్గాలకు కేటాయించారని, ఈసారి తమకే కేటాయించాలని బలిజలు, యాదవ నాయకులు పట్టుపడుతున్నారు. మిగిలిన సామాజిక వర్గాల నుంచి ఒత్తిడి వస్తుండ డంతో నాయకులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి ద్వారా కొందరు, అన్నమయ్య జిల్లా టీడీపీ అధ్యక్షుడు, నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ద్వారా రాజకీయ లాబీ యింగ్ చేస్తున్నట్లు సమాచారం. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ సుజాత మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 10 మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవుల్లో ఒక్కటి కూడా భర్తీ చేయలేదని, రిజర్వేషన్ ప్రక్రియ సంబంధించిన జాబితాను ఉన్నతాధికారులు జాయింట్ కలెక్టర్‌కు పంపించారని, ఛైర్మన్ స్థానాన్ని ఏ సామాజిక వర్గానికి కేటాయించేది ఆయన త్వరలో వెల్లడిస్తారన్నారు.

ఓటు వజ్రాయుధంలాంటిది: సబ్‌కలెక్టర్



ర్యాలీని ప్రారంభిస్తున్న సబ్‌కలెక్టర్ నిదియాదేవి

రాజంపేట, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): ఓటు వజ్రాయుధం లాంటిదని, దానిని సద్వినియోగం చేసుకోవాలని సబ్‌కలెక్టర్ నిదియాదేవి అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా రాజంపేట సబ్‌కలెక్టర్ కార్యాలయం నుంచి పెద్దఎత్తున అవగాహన ర్యాలీని నిర్వహించారు. శనివారం ఉదయం సబ్‌కలెక్టర్ కార్యాలయ ఆవరణ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీని సబ్‌కలెక్టర్ ప్రారంభించగా తహసీల్దారు పీర్‌మున్నీసా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ మట్లాడుతూ ప్రతి ఏడాది జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం జరుగుతుందన్నారు. గతంలో ఓటర్ల అర్హత 21 ఏళ్లు కాగా 1988 నుంచి 18 ఏళ్లకు తగ్గించారన్నారు. 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఓటును నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కుమారస్వామి, తెలుగుదేశంపార్టీ నాయకులు లక్ష్మీనారాయణ, మహిళా నేత సురేఖ తదితరులు పాల్గొన్నారు. ఓటర్ల దినోత్సవం సందర్భంగా సీనియర్ సిటిజన్, విశ్రాంత తహసీల్దారు ఒ.రామచంద్రయ్యతో పాటు పలువురు సీనియర్ సిటిజన్లను సబ్‌కలెక్టర్ నిదియాదేవి ఘనంగా సత్కరించారు.

ఉల్లాస్‌తో అక్షరాస్యత సాధిద్దాం

సంబేపల్లె, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): చిన్నతనంలో చదువుకు నోచుకోని వారిలో క్రియాత్మక, ఆర్థిక, డిజిటల్ అక్షరాస్యత సాధించడమే ఉల్లాస్ కార్యక్రమం లక్ష్యమని ఎంపీడీవో రామచంద్ర తెలిపారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో వలంటీర్లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞానం పెంచడం, జీవన నైపుణ్యాలు, వృత్తి నైపుణ్యాలు, ప్రాథమిక విద్య, నిరంతర విద్య కార్యక్రమాలతో అక్షరాస్యులుగా మార్చి వారిని చైతన్య పర్చడం ముఖ్య ఉద్దేశమన్నారు. బోధన అంశాలను తెలియజేసేందుకు అక్షర వెలుగు పాఠ్యపుస్తకాలను వలంటీర్లకు అందించారు. గ్రామాల్లో వలంటీర్ల ద్వారా నిరంతరం ఈ ప్రక్రియను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబేపల్లె ఈవోపీఆర్‌డీ సురేశ్, వెలుగు ఏపీఎం సంజీవరాజు, వెలుగు సమాఖ్య మండల అధ్యక్షురాలు సీసీలు తదితరులు పాల్గొన్నారు.

జ్యోతి కాలనీలో కంటి వైద్య శిబిరం



జ్యోతికాలనీలో కంటి పరీక్షలు చేస్తున్న వైద్యుడు ఓబులేశు

రైల్వేకోడూరు, జనవరి 25 (ఆంధ్ర జ్యోతి):మండలంలోని శెట్టిగుంట పంచాయతీ పరిధిలో ఉన్న జ్యోతి కాలనీలో శనివారం ప్రభుత్వ కంటి వైద్యుడు పొలిచర్ల ఓబులేశు ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ కంటి సమస్యలు వచ్చినప్పుడు కచ్చితంగా వైద్యులను సంప్రదించాలని సూచించారు. కంటి సమస్యలు రాకుండా ఉండాలంటే ఆకు కూరలు ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు. జ్యోతికాలనీలో 56 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 35 మందికి కంటి అద్దాలు అవసరమని నిర్ధారించామని తెలిపారు. 5 మందికి కేటరాక్ట్ ఆపరేషన్ చేయాల్సి ఉందన్నారు. శెట్టిగుంట ఉప సర్పంచ్ ధనుంజయ నాయుడు, ఫిజియోథెరపిస్ట్ గుర్రప్ప, డీపీఎంవో సురేష్, వైద్య సిబ్బంది శివశంకర్‌గౌడ్, అరుణ, గిరిజ, ఆశ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కోతకు గురైన భూముల పరిశీలన



కోతకు గురైన భూములను పరిశీలిస్తున్న ఇరిగేషన్‌శాఖ ఏఈ

సిద్దవటం, జనవరి 25 (ఆంధ్ర జ్యోతి) : పెన్నానదికి వరద కారణంగా కోతకు గురైన కడపాయపల్లె గ్రామంలోని భూములను శనివారం ఇరిగేషన్‌శాఖ ఏఈ సాయికృష్ణ పరి శీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది డిసెంబ రు 31న గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవి స్పందనలో పిర్యాదు చేయడంతో భూములను పరిశీలించామని, ప్రస్తుతం పెన్నానదిలో నీరు ఎక్కువగా ప్రవహిస్తోందని, తగ్గిన వెంటనే సర్వే నిర్వహించి ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యదర్శి నాగమునిరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంవిధాన్ గౌరవ్ దివస్



అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

పుల్లంపేట, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రాజ్యాంగాన్ని నిర్మించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర బీజేపీ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు పోతుగుంట రమేష్‌నాయుడు ఆధ్వర్యంలో పుల్లంపేటలో సంవిధాన్ దివస్ నిర్వహించా రు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పోతుగుంట రమేష్‌నాయుడు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌కు భారతరత్న అవార్డు ఇచ్చి బీజేపీ గౌరవిం చిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు కమలాపురం మనోహర్‌రెడ్డి, కంబాల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక కార్యక్రమాలతో ప్రజలకు సేవ

రైల్వేకోడూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): సామాజిక కార్యక్రమాలతో ప్రజలకు సేవ చేస్తున్నామని మానవత సేవా స్వచ్ఛంద సంస్థ ఛైర్మన్ కే. ప్రసాద్‌వర్మ, కో-ఛైర్మన్ టి. వెంకటరమణ తెలిపారు. శనివారం రైల్వేకోడూరు మండలంలోని అనంతరాజుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9, 10వ తరగతి విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రధానంగా ఏకాగ్రత ఉండాలన్నారు. నైతిక విలువలు, క్రమశిక్షణ, మంచి అలవాట్లు, దేశభక్తి, తల్లిదండ్రులపై ప్రేమ ఉండాలన్నారు. విద్యార్థులకు సేవా గుణాలు ఉండాలన్నారు. విద్యార్థులకు పోత్సాహకాలు అందజేశారు. ఈ కార్యక్ర మంలో మానవత సంస్థ ప్రతినిధులు నరసరామిరెడ్డి, ఆదినారాయణ, మస్తాన్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరాలను వినియోగించుకోండి

సంబేపల్లె, జనవరి25(ఆంధ్రజ్యోతి): పశు వైద్య కేంద్రాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని దేవపట్ల పశువైద్యాధికారి రెడ్డిధ్యాన తెలిపారు. శనివారం గురిగింజకుంట గ్రామం మొరంకిందపల్లి హరిజనవాడల్లో పశువైద్య శిబిరాలు నిర్వహించారు. 62 పశువులకు పిడుదులు, గోమార్ల నివారణకు మందులు పిచికారీ చేశారు. 14 దూడలు, 782 గొర్రెలు, 124 మేకలకు నట్టల నట్టల నివారణ మందులు తాపించారు. గర్భకోశ సమస్యలు ఉన్న పది ఆవులకు జీర్ణకోశ సమస్య ఉన్న 14 ఆవులకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్య సహాయకులు రాంప్రసన్న, తేజ, మండల సహాయకులు ఆదిలక్ష్మి, మహర్షి, అవినాష్, తనూషా, ఆనంద్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల క్రికెట్ టోర్నమెంట్ అభినందనీయం

● జిల్లా ప్రధాన జడ్జి శ్రీదేవి

కడప రూరల్, జనవరి 25(ఆంధ్రజ్యోతి): న్యాయవాదులు క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించడం అభినందనీయమని జిల్లా ప్రధాన జడ్జి జి.శ్రీదేవి తెలిపారు. గణతంత్ర దినోత్సవాల సందర్భంగా శనివారం కడప బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు బి.గుర్రప్పనాయుడు ఆధ్వర్యంలో కందుల ఓబుళరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహించిన న్యాయవాదుల క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఆమె మాట్లాడుతూ వృత్తి పరంగా ఎప్పుడూ బిజీగా గడుపుతున్న న్యాయవాదులు టోర్నమెంట్ ద్వారా క్రికెట్ ఆడడం మానసికోల్లాసాన్ని చేకూరుస్తుందన్నారు. అనంతరం టోర్నమెంట్‌లో రాయివంశీకృష్ణ, రామస్వామి, విజయప్రసాద్, సురేంద్రరావు టీమ్‌లు పోటీపడగా విన్నర్‌గా సురేంద్రరావు టీమ్, రన్నర్‌గా జిల్లా రాయివంశీ కృష్ణ టీమ్ నిలిచాయి. విజేతలకు నేడు బహుమతులను అందించనున్నారు. కార్యక్రమంలో పలువురు జడ్జిలు, న్యాయవాదులు పాల్గొని టోర్నమెంట్‌ను తిలకించారు.

నూతిలో పడిన ఆవు వెలికితీత



పంట పొలాలు అనుకుని ఉన్న బావిలో పడిపోయిన ఆవు

సురక్షితంగా బయటపడిన ఆవు

యంత్రం సహాయంతో ఆవును బయటికి తీస్తున్న దృశ్యం

సిద్దవటం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): మేతకోసం వెళ్లిన ఆవు పొరబాటున బావిలో పడింది. స్థానికుల సమచారం అందుకున్న పోలీసులు, రెవెన్యూ సిబ్బంది దాన్ని యబటకు తీశారు. వివరాల్లోకెళితే... స్థానిక గాంధీ వీధి వాసి కాటయ్య ఆవు మేత కోసం వెళ్లింది. శుక్రవారం తిరిగి రాకపోవడంతో అతను చుట్టుపక్కల ప్రాంతాల్లో విచారించినా దొరకలేదు. పొలాల్లో ఉన్న బావిలో శుక్రవారం రాత్రి ప్రమాదవశాత్తు పడిపోయిన విషయం తెలుసుకున్న స్థానికులు గ్రామస్థుల సహకారంతో వెలికి తీయడానికి ప్రయత్నించినా ఫలించలేదు. పోలీసులకు, ఇన్‌చార్జి తహసీల్దారుకు సమాచారం ఇవ్వడంతో స్పందించిన అధికారులు శనివారం ఉదయం యంత్రం సహాయంతో నూతిలో పడిన ఆవును వెలికితీశారు. స్పందించిన అధికారులకు స్థానికులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సుబ్బరామచంద్ర, వీఆర్వో కేశవులు, స్థానిక పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు చిన్నమండెం విద్యార్థిని



చిన్నమండెం, జనవరి25(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న వీరగాథ 4.0 వ్యాసరచన పోటీల్లో చిన్నమండెం ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిని లోహితారెడ్డి రాష్ట్ర సాయి వ్యాసరచన పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రమేశ్ తెలిపారు. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల్లో ప్రథమ స్థాయిలో నిలిచిన లోహితారెడ్డి ఆదివారం విజయవాడలో సన్మానం, ఎస్‌డీపీ చేతుల మీదుగా ప్రశంసాపత్రం జ్ఞాపిక, నగదు బహుమతి అందుకోనున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేశ్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఇలాంటి పోటీల్లో పాల్గొని బహుమతులు పొందినప్పుడే తల్లిదండ్రులు గర్వపడతారని ఉపాధ్యాయులు వివరించారు.

ఢిల్లీ వేడుకలకు మైదుకూరు రైతులు



ఢిల్లీకి చేరిన వెంకటరమణ, మునిసుబ్బమ్మ

కడప రూరల్, జనవరి 25(ఆంధ్రజ్యోతి): ఢిల్లీలో జరిగే గణతంత్ర వేడుకలకు మైదుకూరు మండలం వనిపెంట బిందుసేద్య రైతులు కైపు వెంకటరమణ, కైపు మునిసుబ్బమ్మ వెళ్లారు. న్యూఢిల్లీలో జనవరి 26న జరిగే గణతంత్రదినోత్సవాలకు ప్రత్యేక అతిథులుగా ఎంపిక చేశారని జిల్లా సూక్ష్మసాగు పథకం అధికారి వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఈమేరకు బిందుసేద్యంలో కూరగాయల పంటలను సాగుచేసి అధిక దిగుబడి సాధిస్తున్నందున వారికి కేంద్రం నుంచి ఆహ్వానం అందింది. ఈ మేరకు వారు ఢిల్లీకి పయనమై వెళ్లారని తెలిపారు.

చెక్‌పోస్టుల్లో కట్టుదిట్టంగా తనిఖీ చేపట్టాలి

24గంటలు నిఘా ఏర్పాటు



చెక్‌పోస్టు తనిఖీ చేస్తున్న ఎస్పీ

కడప క్రైం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): చెక్‌పోస్టుల వద్ద కట్టుదిట్టంగా తనిఖీ చేపట్టాల ని ఎస్పీ ఈజీ అశోక్‌కుమార్ ఆదేశించారు. గంజాయి, అక్రమ మద్యం, నిషేధిత పదార్థాలు, ఇతర వస్తువుల అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. దువ్వూరు పీఎస్ పరిధిలోని ఇడమడక అంతర్ జిల్లా చెక్‌పోస్టును ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. సిబ్బందికి పలు ఆదేశాలు జారీ చేశారు. 24గంటలూ నిఘా పెట్టి ప్రతి వాహనాన్నీ క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరమే పంపించాలని చెక్‌పోస్టు సిబ్బందికి ఆయన సూచించారు.

అంధ విద్యార్థినికి కలెక్టర్, జేసీ ప్రశంస



విద్యార్థినిని అభినందిస్తున్న కలెక్టర్, జేసీ

కడప ఎడ్యుకేషన్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ కళాశాల విద్యార్థిని నజియా తుబుసుం దేశభక్తి గీతం పాడడంతో కలెక్టర్ డాక్టర్ శ్రీధర్, జేసీ అదితిసింగ్ ప్రశంసించారు. కలెక్టర్ సభాభవనంలో శనివారం జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించారు. ఇందులో అంధ విద్యార్థిని పాడిన దేశభక్తి గీతం ఆకట్టుకుంది. ఆమెను కలెక్టర్, జేసీ ప్రశంసిస్తూ మెమెంటోతో సత్కరించారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రమణ తదితరులు పాల్గొన్నారు.

కువైట్ కష్టాల నుంచి గట్టెక్కిన మహిళ



బాధిత మహిళ, ఆమె భర్తతో రహమతుల్లా

కడప మారుతీనగర్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): మంత్రి నారా లోకేష్ జోక్యంతో కువైట్‌లో ఎదుర్కొంటున్న నరకయాతనల నుంచి సురక్షితంగా కడప చేరుకున్నట్లు ఎన్ఆర్ఐ టీడీపీ కువైట్ ఉపాధ్యక్షుడు రహమతుల్లా పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎన్ఆర్ఐ టీడీపీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ కుటుంబ పోషణ కోసం ఏజెంట్ల మాటలు నమ్మి కుమారి కువైట్ వెళ్ళిందన్నారు. రెండు కాళ్లకు సర్జరీ చేయించుకున్న ఆమె వాళ్ళు చెప్పే పనులు చేయలేక, శేఠ్‌లు పెట్టే ఇబ్బందులు తట్టుకోలేక నరకయాతన అనుభవించింది. ఆ బాధలు భరించలేక ఆత్మహత్యే శరణ్యం అంటూ సెల్‌ఫోన్‌లో చిత్రీకరించిన వీడియోను ఆమె బంధువుల ద్వారా తమ కార్యాలయాన్ని ఆశ్రయించడంతో మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. అంతేకాకుండా కడప నుంచి ఆమెను కువైట్‌కు పంపిన ఏజెంట్‌తో, కువైట్‌లోని శేఠ్‌తో సంప్రదించామన్నారు. కువైట్‌లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుమారితో మాట్లాడి సురక్షితంగా ఆమెను కడపకు రప్పించి వారి కుటుంబీకుల వద్దకు చేర్చినట్లు వెల్లడించారు. బాధిత కుటుంబీకులు మంత్రి నారా లోకేశ్, ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే మాధవి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసాపేట శివ, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీజీబీ ప్రధాన కార్యాలయం ‘సీమ’ ఆత్మగౌరవం

ఏపీజీబీని తరలించబోమని ప్రకటించాలి ● ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, ఎంప్లాయీస్ అసోసియేషన్ వినతి

జమ్మలమడుగు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): రాయలసీమకు నడిబొడ్డున ఉన్న ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని అమరావతికి తరలించనని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించాలని ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి విన్నవించారు. శనివారం ఉదయం జమ్మలమడుగు తహసీల్దారు కార్యాలయం ఎదురుగా ఏపీజీబీ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డి.మహమ్మద్, ఇతర సంఘాల నేతల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఏపీజీబీ ఎంప్లాయీస్ అసోసియేషన్‌కు సంఘీభావం తెలిపిన ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాయలసీమ వాసిగా ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతికి ఏపీజీబీ ప్రధాన కార్యాలయాన్ని తరలించకుండా అభివృద్ధి చేయాలన్నారు. జాతీయస్థాయిలో అన్ని బ్యాంకులకంటే మంచి ఆదాయంతో నడుస్తూ అభివృద్ధికి దోహదపడుతూ రుణాలు అందించి గ్రామీణ ప్రజలకు అండదండలు ఇస్తోందన్నారు. అలాంటి బ్యాంకు ప్రధాన కార్యాలయం కడప జిల్లా కేంద్రంలో రూ.25 కోట్లతో అన్ని వసతులతో నిర్మించిన ప్రధాన కార్యాలయాన్ని అమరావతికి తరలిస్తామని ప్రకటించడం ప్రజలకు, ఆ బ్యాంకుల సిబ్బందిని ఇబ్బంది కలిగించడమేనన్నారు. ఎక్కువ వ్యాపారం ఆర్థికంగా గ్రామీణ ప్రజలకు రుణాలు ఇచ్చి వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్న బ్యాంకులను, ఆ కార్యాలయాల రీజియన్ బ్యాంకులను ప్రభుత్వం నిర్లక్ష్యంతో మార్చడం విరమించుకోవాలన్నారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బడిగించల చంద్రమౌళి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు తరలింపును వ్యతిరేకిస్తూ ప్రజలు స్వచ్ఛందంగా జమ్మలమడుగులో సంతకాల సేకరణ జరిగింది. కడపలో రీజియన్ కార్యాలయాన్ని తరలిస్తే ప్రజలు, బ్యాంకర్లు తిరుగుబాటు తప్పదన్నారు. ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకుల మేనేజర్లు, అసోసియేషన్ నేతలు, ఇతర సంఘాల నేతలు కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి తాము అడ్డంకి కాదని, కేవలం గ్రామీణ బ్యాంకులు ప్రజలకు సేవ చేసే ప్రధాన కార్యాలయాన్ని తరలించడం మానుకోకపోతే పోరాటం తప్పదన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రటరి రోహిత్ మనోజ్, పెన్షనర్స్ అసోసియేషన్ నేతలు సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి గురివిరెడ్డి, ఎల్ఐసీ నేత నరసింహం, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్, సీపీఎం, వైసీపీ నేతలు దాసు, దన్నవాడ మహేశ్వరరెడ్డి, మల్కిరెడ్డి హనుమంతరెడ్డి, గూడెం చెరువు నాగేశ్వరరెడ్డి, పురుషోత్తంరెడ్డి, దేవగుడి చంద్రశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి

28 నుంచి దేవుని కడప వార్షిక బ్రహ్మోత్సవాలు



కడప కల్చరల్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): తిరుమల తొలిగడప దేవుని కడప లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు 28వ తేదీ ఫిబ్రవరి 7 వరకూ జరుగనున్నాయి. 28న మంగళవారం ఆలయంలో ధ్వజారోహణం, 31న శుక్రవారం శ్రీవారు సింహవాహనంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఫిబ్రవరి 2న గరుడసేవ, 3న తిరుమలేశుని కల్యాణోత్సవం, గజవాహనం, 4న మంగళవారం రథోత్సవం (తిరునాళ్ల) వైభవోపేతంగా జరుగనున్నట్లు ఆలయ ఇన్‌స్పెక్టర్ ఈశ్వర్‌రెడ్డి తెలిపారు. భక్తులు బ్రహ్మోత్సవాలకు హాజరై తిరుమలేశుని సేవలో తరించాలని కోరారు.

విద్యార్థి శ్రీధర్ అదృశ్యం



వేంపల్లె, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): వేంపల్లె పట్టణం శ్రీరామ్‌నగర్ వాసి తమ్మిశెట్టి శ్రీధర్ అదృశ్యమయ్యాడు. ఈనెల 18వ తేదీన ఇంటి నుంచి ఉదయం 8 గంటలకు చక్రాయపేటలో కళాశాలకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో అమ్మమ్మ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు సీఐ సురేష్‌రెడ్డి తెలిపారు. చుట్టు పక్కల బంధువుల ఇళ్ల వద్ద, గ్రామాల్లోను వెతికినా కనిపించకపోవడంతో ఫిర్యాదు చేసినట్లు విద్యార్థి బంధువులు తెలిపారు. ఎక్కడైన కనిపిస్తే వేంపల్లె పోలీస్‌స్టేషన్‌కు తరలించాలని ఎస్ఐ రంగారావు విజ్ఞప్తి చేశారు.

కొండాపురంలో చోరీ

కొండాపురం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): స్థానిక బ్రాంది షాపు వద్ద చంద్రశేఖర్‌రెడ్డి ఇంట్లో శనివారం ఉదయం బంగారు, నగదు చోరీకి గురైంది. ఇంట్లో ఆరు తులాల బంగారు, రూ.60,000 నగదు చోరీకి గురైంది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి వాకిటిపై నున్న తాళం చెవి తీసి బీరువా పగులగొట్టి చోరీ చేసినట్లు కొండాపురం ఎస్ఐ విద్యాసాగర్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వేలం అడ్డుకున్నారని ఫిర్యాదు

బ్రహ్మంగారిమఠం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): వేలం పాటను అడ్డుకున్నందుకు దివంగత మఠాధిపతి వీరభోగ వసంత వేంకటేశ్వరస్వామి సతీమణి మారుతీ మాలక్షుమ్మపై ఫిట్‌పర్సన్ శంకరబాలాజీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ చంద్రశేఖర్ వివరాల మేరకు.. బ్రహ్మంగారిమఠం దేవస్థానంలో శుక్రవారం దేవదాయ శాఖ అధికారులు వేలం నిర్వహిస్తుండగా ఆమె అడ్డుకుందన్నారు. ప్రభుత్వ విధులకు అడ్డుతగిలిందని ఆమెపై ఫిట్‌పర్సన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మన ఓటు దేశ భవిష్యత్తు



ర్యాలీలో ప్రిన్సిపాల్ రఘునాథరెడ్డి

కడప ఎడ్యుకేషన్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): ఓటు దేశ భవిష్యత్తుపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.రఘునాథరెడ్డి అన్నారు. శనివారం యోగివేమన విశ్వవిద్యాలయం జాతీయ సేవా కేంద్రం యూనిట్-9 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఓటు హక్కుపై ప్రజాస్వామ్య వ్యవస్థపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధమని, ఏ రకమైన ప్రలోభాలకు లోనవకుండా ఓటు హక్కుని వినియోగించుకోవాలన్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎన్.వెంకటరామిరెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె.శ్రీనివాసరావు, జాతీయ ఓటర్ల దినోత్సవం ఉద్దేశాన్ని వివరిస్తూ వలంటీర్స్‌చే ప్రతిజ్ఞ చేయించి వైవీయూ నుంచి రేడియో స్టేషన్, శివాజీనగర్‌లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. 18ఏళ్ల నిండిన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు చేయించి ఓటు వినియోగంపై అవగాహన కల్పించారు.

రోడ్డు ప్రమాదాలతో కుటుంబాలు ఛిద్రం : డీటీఓ



పీలేరులో జరిగిన అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డీటీఓ ప్రసాద్

పీలేరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): కుటుంబాలను రోడ్డు ప్రమాదాలు ఛిద్రం చేస్తాయన్న సత్యాన్ని గ్రహించి వాహనాలను జాగ్రత్తగా నడపాలని జిల్లా రవాణా అధికారి (డీటీఓ) ప్రసాద్ వాహనదారులకు సూచించారు. 36వ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శనివారం పీలేరు ఎంవీఐ కార్యాలయంలో రోడ్డు భద్రతపై డ్రైవర్లకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనాలు నడిపేటప్పుడు సీటు బెల్టును విధిగా ధరించాలన్నారు. హెల్మెట్లు, సీటు బెల్టుల కారణంగా అనేకమంది ప్రమాదాల్లో ప్రాణాలు కాపాడుకోగలిగారన్నారు. దేశంలో ఏటా 1.68 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారని, దేశానికి రూ.3 లక్షల కోట్ల మేర నష్టం కలుగుతోందన్నారు. పీలేరు అర్బన్ ఎస్ఐ బాలకృష్ణ మాట్లాడుతూ ఆటోలు, లగేజీ వాహనాలు, స్కూలు బస్సులు నడిపే డ్రైవర్లు బాధ్యతగా మెలగాలని, అధిక లోడు, ర్యాష్ డ్రైవింగ్ చేయరాదన్నారు. ప్రతి వాహనానికీ విధిగా బీమా చేయించాలన్నారు. పీలేరు ఎంవీఐ విజయకుమారి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి మొదటి గంట చాలా కీలకమైందని, ఆ సమయంలో చికిత్స అందిస్తే ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుందన్నారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారిని రక్షించిన వారిని కేంద్ర ప్రభుత్వం ‘గుడ్ సమారిటన్’గా గుర్తించి నగదు ప్రోత్సాహం కూడా ఇస్తుందన్నారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డ్రైవర్లకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో పీలేరు డీఎం బండ్ల కుమార్, ఆర్‌అండ్‌బీ డీఈ ధనలక్ష్మి, ‘షీ’ సంస్థ అధ్యక్షురాలు పీవీఎస్ లక్ష్మి, రాయల సుధాకర్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మహేశ్, సభ్యులు శశి, చెంగయ్య, సుబ్రహ్మణ్యం, డాక్టర్ ఆనందరెడ్డి, వీఎస్ఎన్ విద్యా సంస్థల అధినేత్రి మాధవి తదితరులు పాల్గొన్నారు.

లారీ బోల్తా - తప్పిన ప్రమాదం

అనుమానంతో సీజ్ చేసిన రెవెన్యూ అధికారులు



అదుపు తప్పి బోల్తాపడిన లారీ

పులివెందుల టౌన్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): అదుపు తప్పి లారీ రోడ్డు పక్కన ఉన్న కరెంటు స్తంభాన్ని ఢీకొట్టి బోల్తాపడింది. శనివారం తెల్లవారు జామున ఎర్రిపల్లె వద్ద ప్రకాశం జిల్లా గురజాల నుంచి సత్యసాయి జిల్లా మడకశిరకు వెళుతున్న బియ్యం లారీ అదుపు తప్పి బోల్తాపడింది. పులివెందుల నుంచి వెళుతున్న బైక్ అడ్డు రావడంతో తప్పించబోయి బోల్తాపడింది. లారీలో 26 కిలోల బస్తాలు 962 ఉన్నాయి. కరెంటు పోల్‌కి ఢీకొట్టడంతో పోల్ విరిగి లారీపై పడింది. వైర్లు కింద పడకపోవడంతో అదృష్టవశాత్తు ప్రమాదం తప్పింది. లారీలో రవాణా అయ్యేది రేషన్ బియ్యం అనే అనుమానంతో లారీని సీజ్ చేశారని ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ సుధీర్ తెలిపారు.

మహిళ ఆత్మహత్య

ఎర్రగుంట్ల, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): కలమల్ల-ముద్దనూరు రైల్వేస్టేషన్ల మధ్యలో చిన్నగాళ్ల బుజ్జి(49) శనివారం రైలుకిందపడి ఆత్మహత్యకు పాల్పడినట్లు రైల్వే ఎస్ఐ సునీల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈమె సున్నపురాళ్లపల్లె వాసిగా గుర్తించి మానసిక స్థితి బాగాలేనట్లు తెలిపారు. మృతురాలికి భర్త ఏసయ్య, ఇద్దరు ఆడపిల్లలు, కుమారుడు ఉన్నారన్నారు. కేసునమోదు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

కెరియర్ అభివృద్ధిపై అవగాహన పెంచుకోవాలి

మదనపల్లె టౌన్, జనవరి 25(ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్ విద్యార్థులు కెరియర్ డెవలెప్‌మెంట్ ప్రోగ్రామ్స్‌పై అవగాహన పెంచుకోవాలని అస్లీలర్న్ టెక్నాలజీస్ ఎండీ అలీ(బెంగళూరు) పేర్కొన్నారు. స్థానిక ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ఫైనలియర్ విద్యార్థులకు కెరియర్ డెవలెప్‌మెంట్ ప్రోగ్రామ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ రామలింగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఇంజనీరింగ్ చదువుతో పాటు భవిష్యత్‌లో తీసుకోబోయే కోర్సులు, ఉద్యోగాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ సతీష్‌బాబు, హెచ్‌వోడీలు, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ మనోజ్‌కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి ఫుట్‌బాల్ బాలికల లీగ్ పోటీలు

మదనపల్లె టౌన్, జనవరి 25(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ఖేలో ఇండియాలో భాగంగా దేశ వ్యాప్తంగా బాలికలకు ఫుట్‌బాల్ లీగ్ పోటీలు నిర్వహిస్తోందని అన్నమయ్య జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు దిలీప్‌కుమార్, మురళీధర్ పేర్కొన్నారు. జిల్లా నుంచి ఆరు జట్లను ఎంపిక చేశామన్నారు. 27వ తేదీ నుంచి ఫిబ్రవరి 7వ తేదీ వరకు జడ్పీహైస్కూల్ మైదానంలో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు.

వ్యక్తిపై దాడి - కేసు నమోదు

పులివెందుల టౌన్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): మోటు న్యూతలపల్లెలో గడ్డం గంగాధర్‌పై దాడి జరిగింది. శనివారం పొలం నుంచి ఇంటికి వెళుతుండగా మాటు వేసి ఆర్.గంగాధర్ అనే వ్యక్తి కొట్టినట్లు తెలిపారు. గంగాధర్ మాట్లాడుతూ తనకు ఎలాంటి కక్షలు, గొడవలు లేకపోయినా అనవసరంగా దాడి చేశాడన్నారు. వెనక నుంచి దాడి చేయడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయన్నారు. తనకు ఆర్.గంగాధర్‌తో ప్రాణహాని ఉందని అందుకే పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశానని తెలిపారు.

మాంసం దుకాణ యజమానులకు నోటీసులు

కలికిరి, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం పట్టణంలో మాంసం దుకాణాలు తెరవకూడదని కలికిరి పంచాయతీ కార్యదర్శి అశోక్ దుకాణ యజమానులకు నోటీసులు అందజేశారు. తొందరపడి అమ్మకాలు జరపొచ్చనే అనుమానంతో కార్యదర్శి సొంతంగా నోటీసులు అందజేశారు.

సైన్స్ ఫెయిర్‌లో ఆదర్శ విద్యార్థుల ప్రతిభ

కలకడ, జనవరి 25(ఆంధ్రజ్యోతి): దక్షిణ భారత సైన్స్ ఫేర్‌లో కలకడ ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఇద్దరు ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్ మలాంషా వలి తెలిపారు. పుదిచ్చేరిలోని ఓల్డ్‌ఫోర్ట్ మైదానంలో 20 నుంచి 25 వరకు నిర్వహించిన సైన్స్ ఫేర్‌లో ఎనిమిది రాష్ట్రాల నుంచి మొత్తం 270 నమూనాలు వచ్చినట్లు తెలిపారు. వీటిలో విద్యార్థులు మహ్మద్ సూహేల్, రహన్ తయారు చేసిన బయోఎంజైమ్స్ రాకెట్ నమూనా మొదటి స్థానంలో నిలిచిందన్నారు. ఆ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ సెల్వం, విద్యాశాఖ మంత్రి నమఃశివాయ ప్రశంసాపత్రం అందించారన్నారు.

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ఓటరు నమోదు తప్పనిసరి

● 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు అందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి ● మదనపల్లె సబ్ కలెక్టర్ మేఘస్వరూప్ వెల్లడి



మదనపల్లెలో ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్


పీలేరులో సీనియర్ ఓటర్లను సన్మానిస్తున్న అధికారులు

మదనపల్లె టౌన్, జనవరి 25(ఆంధ్రజ్యోతి): యువతీ, యువకులు 18 ఏళ్లు నిండిన వారందరు ఓటరుగా నమోదు చేయించుకోవాలని మదనపల్లె సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్ పేర్కొన్నారు. శనివారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా స్థానిక సబ్‌కలెక్టరేట్ వద్ద ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించి అక్కడి నుంచి బీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వరకు ఉద్యోగులు, విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటు విలువ తెలుసుకుని ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. అనంతరం నూతనంగా ఓటరుగా నమోదైన వారిని, సీనియర్ ఓటర్లను సన్మానించారు. ఓటుహక్కు, విలువపై విద్యార్థులకు నిర్వహించిన వక్తృత్వ, వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సబ్‌కలెక్టరేట్ ఇన్‌చార్జి డీఏవో రాఘవేంద్ర, తహసీల్దార్ ఖాజా బీ, ఆర్‌ఐ శేషాద్రిరావు, సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణవేణి, అధ్యాపకులు శ్రీనివాసులు, ఖాజావలి, మోహన్‌బాబు, గురుమూర్తి, జ్యోతి, లీలా, హేమలత పాల్గొన్నారు.

పీలేరులో: జాతీయ ఓటరు దినోత్సవాన్ని శనివారం పీలేరులోని పలు శాఖల ఉద్యోగులు, విద్యార్థులు, ఎన్‌జీవోలతో కలిసి ఘనంగా నిర్వహించారు. పీలేరు తహసీల్దారు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పీలేరు నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి రమ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. పలు పాఠశాలల్లో నిర్వహించిన వక్తృత్వ, వ్యాసరచన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులు వంశితా రెడ్డి, సాలేహా, సబీహాకు బహుమతులు అందజేశారు. ఓటరు నమోదులో వంద శాతం లక్ష్యాలను పూర్తి చేసిన పలువురు ఉద్యోగులకు ప్రత్యేక బహుమతులు అందించారు. సీనియర్ ఓటర్లైన టీపీ ముత్యాలు, అమీరాబీ, జయరామిరెడ్డి, జిక్రియాలను సన్మానించారు. అంతకుమునుపు రెవెన్యూ అధికారులు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దారు భీమేశ్వర రావు, ఏఎస్‌వో రామ్మోహన్, డీటీలు రెడ్డప్ప రెడ్డి, సుబ్రహ్మణ్యం, మెయిన్ స్కూల్ హెచ్‌ఎం సురేంద్రనాథరెడ్డి, టీడీపీ నేత అమరనాథరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు జ్ఞాన, బావాజీ, వీఆర్వోలు, వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

ములకలచెరువులో: ఓటు విలువ తెలుసుకొని...ఓటరుగా నమోదు కావాలని తహసీల్దార్ ప్రదీప్ పేర్కొన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా శనివారం శ్రీ శారదా పాఠశాల విద్యార్థులతో కలిసి స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుంచి బస్టాండు సర్కిల్ వరకు ర్యాలీ చేపట్టి అనంతరం మానవహారంగా నిలిచారు. అలాగే సీనియర్ ఓటర్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో హరినారాయణ, ఎస్‌ఐ నరసింహుడు, డీటీ లక్ష్మీ, ఆర్‌ఐ అనీషా, సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్, ఏఎస్ఐ భాస్కర్‌నాయక్, శ్రీ శారదా హైస్కూల్ కరస్పాండెంట్ శ్రీవాణిసనత్‌కుమార్ పాల్గొన్నారు.

పెద్దమండ్యంలో: అర్హులైన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ సయ్యద్ అహ్మద్ పేర్కొన్నారు. పెద్దమండ్యంలో గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని అధికారులు, ఉపాధ్యాయులు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్‌లకు సన్మానించారు. అలాగే పెద్దమండ్యం, కలిచెర్ల గ్రామాలలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఎన్‌ఎస్ఎస్ పీవో వెంకట నరసయ్య, ఎస్‌ఐ రమణ, ప్రిన్సిపాల్‌లు రామాంజులునాయక్, అమరేంద్ర కుమార్, కూటమి నేతలు విశ్వనాథరెడ్డి, సిద్దవరం ప్రసాద్, గంగాధర, కాలేషా, సర్పంచులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, వీఆర్వోలు, వివిశాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిమ్మనపల్లిలో: మండలంలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని తహసీల్దార్ ధనంజేయులు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుంచి కళాశాల విద్యార్థులు, అధికారులు, పోలీసులు ర్యాలీ చేపట్టి స్థానిక బస్టాండులో మానవహారం నిర్వహించి అంబేడ్కర్ విగ్రహానికి పూల మాల వేశారు. కార్యక్రమంలో ఎస్‌ఐ తిప్పేస్వామి, డీటీ బాబ్జి, వైస్ ప్రిన్సిపాల్ రాధాక్రిష్ణ, సీనియర్ అసిస్టెంట్ రాంప్రసాద్ కళాశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కలకడలో: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కలిగిన వారందరూ ఓటరుగా నమోదు చుసుకోవాలని తహశీల్దార్ ఫణికుమార్ పేర్కొన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం కలకడలో అధికారులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండులో ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎస్‌ఐ రామాంజనేయులు, ఏఎస్‌వో రెడ్డెప్పనాయుడు పాల్గొన్నారు.

తంబళ్లపల్లెలో: యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దారు హరికుమార్ పేర్కొన్నారు. శనివారం తంబళ్లపల్లెలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా స్థానిక ఎస్టీ గురుకుల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో కలసి ప్లకార్డులు చేతబట్టి నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారంగా ఏర్పడి ఓటు హక్కు ప్రాధాన్యతపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగాన్ని విద్యార్థులకు వినిపించారు. ఓటు హక్కును వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వీఆర్వోలు, వీఆర్‌ఏలు, సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుర్రంకొండలో: అర్హులైన ప్రతి యువతీ, యువకుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు. శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో కలిసి అధికారులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండులో మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో డీటీ బాబాజాన్, అధ్యాపకులు, వీఆర్వోలు, విద్యార్థులు పాల్గొన్నారు.

కురబలకోటలో: జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని కురబలకోటలో శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రెవెన్యూ అధికారులతో పాటుగా మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఐ బాలసుబ్రమణ్యం, వీఆర్‌వో ఖర్‌బాషా, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్

బి.కొత్తకోటలో: జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని శనివారం బి.కొత్తకోటలో ఘనంగా జరుపుకున్నారు. నగరపంచాయతీ కమిషనర్ పల్లవి, తహశీల్దార్ మహమ్మద్ అజారుద్దీన్ లు స్థానిక ఆదిత్య కాలేజి విద్యార్థులతో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డీటీ మహమ్మద్‌అన్సారీ, నగరపంచాయతీ ఏవో రమాదేవి, ఆదిత్య ప్రిన్సిపాల్ ప్రసాద్ పాల్గొన్నారు.

కలికిరిలో: జనవరి 1వ తేదీ నాటికి 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని కలికిరి ప్రభుత్వ మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థినులచే ఓటరుగా నమోదవుతామని ప్రతిజ్ఞచేయించారు. స్థానిక తహసీల్దారు మహేశ్వరీబాయి ఆధ్వర్యంలో పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. బీఎల్‌ఓలు, సచివాలయ ఉద్యోగులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

వాల్మీకిపురంలో: యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని వాల్మీకిపురం తహసీల్దార్ పామిలేటి పేర్కొన్నారు. శనివారం ఓటు హక్కు వినియోగంపై పట్టణ పురవీధులలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సుగుణ, అధ్యాపకులు, విద్యార్థులు, రెవెన్యూ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

రామసముద్రంలో: 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ నిర్మలాదేవి పేర్కొన్నారు. శనివారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా జడ్పీ హైస్కూల్ నుంచి అంబేద్కర్ కూడలి వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి మానవహారం చేశారు. ఈకార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


ములకలచెరువులో మానవహారం చేస్తున్న విద్యార్థులు



నిమ్మనపల్లెలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు


పెద్దమండ్యంలో సీనియర్ సిటిజన్‌లను సన్మానిస్తున్న అధికారులు

నేడు మటన్, చికెన్ విక్రయాలు బంద్

మదనపల్లె, జనవరి 25(ఆంధ్రజ్యోతి): గణతంత్ర దినోత్సవాన్ని పురష్కరంచుకుని పట్టణంలో ఆదివారం మాంసాహారాన్ని బంద్ చేయాలని మున్సిపల్ కమిషనర్ కె.ప్రమీల, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటసుబ్బయ్యలు ఓ ప్రకనటలో తెలిపారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మటన్, చికెన్, చేపల దుకాణాలు, మాంసాహార దుకాణాలు, డాబాలు తెరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ హెచ్చరించారు.

పీలేరులో: గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం మాంసం విక్రయాలు నిలిపి వేయాలని పీలేరు ఈవో గురుమోహన్ పట్టణంలోని మాంసం దుకాణుదారులు, హోటళ్ల యజమానులకు నోటీసులు జారీ చేశారు. చేపలు, కోళ్లు, పొట్టేళ్ల దుకాణదారులు ఆదివారం దుకాణాలు పూర్తిగా మూసివేయాలని తెలిపారు. తమ ఆదేశాలు ఉల్లంఘించిన వారిపై పంచాయతీరాజ్ చట్టం-1994 మేరకు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈఆర్‌వో కార్యాలయం కొనసాగించాలి

వాల్మీకిపురం, జనవరి 25(ఆంధ్రజ్యోతి): వాల్మీకిపురం ఉపవిద్యుత్ రెవెన్యూ కార్యాలయాన్ని (ఈఆర్‌వో) కొనసాగించాలని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి తిరుపతి ట్రాన్స్‌కో ఎస్‌ఈని కోరిన ట్లు స్థానిక టీడీపీ నాయకులు శనివారం తెలియజేశారు. స్థానికంగా ఉండే ఈఆర్‌వో కార్యాలయాన్ని కలికిరికి తరలిస్తే వాల్మీకిపురం, గుర్రంకొండ మండలాల ప్రజలు దూర ప్రాంతమైన కలికిరికి వెళ్లాల్సి వస్తుందని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు.

విష ఆహారం తిని ఆరు గొర్రెలు మృతి



రామసముద్రం, జనవరి 25(ఆంధ్రజ్యోతి): వ్యవసాయ పొలంలోని విష పూరిత మొక్కజొన్న కర్రలు తిని ఆరు గొర్రెలు మృతి చెందిన ఘటన శనివారం మండలంలో చోటు చేసుకుంది. బాధిత రైతు రత్నప్పకు 70గొర్రెలు ఉన్నాయి. వాటిని ప్రతి రోజు గ్రామ సమీపంలోని బీడు భూముల్లో మేతకు వదిలేవాడు. ఈనేపథ్యంలో శనివారం తమ గ్రామానికి చెందిన నారాయణ పొలంలో వెన్నులు తీసేసిన మొక్కజొన్న చేనులో మేత మేసిన కొద్దిసేపటికే గొర్రెలు ఒక్కటొక్కటిగా అస్వస్థతు గురయ్యాయి. దీనిని గమనించిన రత్నప్ప వెంటనే పశు వైద్యులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న వైద్యులు గొర్రెలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తుండగానే ఆరు గొర్రెలు మృత్యువాతపడగా కొన్నిగొర్రెలు అస్వస్థతలో ఉన్నాయని వైద్యులు చెబుతున్నారన్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

అన్నదాన ఏర్పాట్లపై సమీక్ష

తంబళ్లపల్లె, జనవరి 25(ఆంధ్రజ్యోతి): తంబళ్లపల్లె మల్లయ్యకొండకు మహాశివరాత్రి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఈ ఏడాది అన్నదాన కార్యక్రమాన్ని ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహిద్దామని మల్లికార్జున స్వామి అన్నదాన ట్రస్టు అధ్యక్షుడు గిరిగి రాజశేఖర్‌రెడ్డి కోరారు. శనివారం ట్రస్టు సభ్యులు, పెద్దలు, భక్తులు, స్థానికులతో సమావేశమై అన్నదాన కార్యక్రమానికి చేపట్టాల్సిన ఏర్పాట్లు, నిర్వహణ, ఖర్చులపై చర్చించారు. కాగా, ఏటా మహాశివరాత్రి పర్వదినాన మల్లయ్యకొండకు వచ్చే వేల మంది భక్తులకు అన్నదాన ట్రస్టు ఆధ్వర్యంలో ఉచితంగా అన్నదానం చేస్తున్నారు. కార్యక్రమంలో అన్నదాన ట్రస్టు సభ్యులు, పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.

రేపటి నుంచి డీలర్ల ఎంపికకు ఇంటర్వ్యూలు

మదనపల్లె టౌన్, జనవరి 25(ఆంధ్రజ్యోతి): మదనపల్లె రెవెన్యూ డివిజన్‌లో ఖాళీగా ఉన్న 72 చౌకదుకాణాల డీలర్ల ఎంపికకు ఈనెల 27 నుంచి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్ ఒక ప్రకటనలో తెలిపారు. గత నెలాఖరులో చౌకదుకాణాల డీలర్ల ఎంపిక కోసం రాత పరీక్ష నిర్వహించగా 251 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. వారిలో 72 మందిని ఎంపిక చేసేందుకు మౌఖిక ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామన్నారు. 27న పెద్దమండ్యం, తంబళ్లపల్లె, ములకలచెరువు, పీటీఎం మండలాలకు, 28న బి.కొత్తకోట, కురబలకోట, కలికిరి, 29న వాల్మీకిపురం, నిమ్మనపల్లె, 30న మదనపల్లె, 31న రామసముద్రం, మదనపల్లె అర్బన్ మండలాల్లోని వారికి స్థానిక సబ్‌కలెక్టరేట్‌లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. పూర్తి వివరాలకు ఆయా మండలాల సీఎస్ డీటీలను సంప్రదించాలని సబ్‌కలెక్టర్ కోరారు.

మెగా ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ములకలచెరువు, జనవరి 25(ఆంధ్రజ్యోతి): స్థానిక ఆక్స్‌ఫర్డ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో శనివారం జరిగిన మెగా ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మొత్తం 500 మందికి రోగులకు వైద్య పరీక్షలు జరిపారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ సనత్‌కుమార్ ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

సర్వేలను సకాలంలో పూర్తి చేయాలి

కలకడ, జనవరి 25(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం నిర్దేశించిన వివిధ సర్వేలను సకాలంలో పూర్తి చేయాలని ఎంపీడీవో అబ్దుల్‌రహీం సూచించారు. శనివారం కలకడ సచివాలయాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. వారపు సంతలో నిరుపయోగంగా ఉన్న ఆర్వో ప్లాంట్‌ను పరిశీలించారు.

రీ సర్వేలో జరిగిన తప్పులను సరిదిద్దుతున్నాం



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దారు మహేశ్వరీబాయి

కలికిరి, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): గతంలో జరిగిన రీ సర్వేలో రైతుల భూములకు సంబంధించి అనేక పొరపాట్లు దొర్లాయని వాటిని సరిదిద్దుతున్నామని తహసీల్దారు మహేశ్వరీబాయి పేర్కొన్నారు. ఎక్కడెక్కడ పొరపాట్లు జరిగాయో గుర్తించడానికి రెండు దఫాలుగా నిర్వహించిన గ్రామ సభల్లో మొత్తం 1942 దరఖాస్తులు అందినట్లు ఆమె తెలిపారు. ఎంపీపీ నూర్జహాన్ అధ్యక్షతన శనివారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో తహసీల్దారు మాట్లాడుతూ సమస్యలన్నీ పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని హామీ ఇచ్చారు. మండలంలో గోకులాల మంజూరులో స్థానిక సర్పంచులను, ఎంపీటీసీలను సంప్రదించలేదని గుట్టపాలెం సర్పంచు వెంకట రెడ్డి ఆరోపించారు. పశుసంవర్థక వైద్యాధికారి మాట్లాడుతూ ఇలాంటి ఘటనలు తిరిగి పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మండలంలో 20 ఇళ్ళకు సూర్యఘర్ పథకం కింద సోలార్ ప్యానళ్ళు అమర్చుతున్నామని విద్యుత్ శాఖ జేఈ గోవర్ధన్ చెప్పారు. వితంతువులకు కొత్తగా పింఛన్లు మంజూరు చేయడం లేదని అద్దవారిపల్లె సర్పంచు గంగయ్య తదితరులు ఎంపీడీవో భానుమూర్తి దృష్టికి తెచ్చారు. గత సమావేశంలో సభ్యుల ప్రస్తావన మేరకు ఆర్టీసీ బస్టాండులో కంట్రోలర్ నియమించామని ఆర్టీసీ ప్రతినిధి సత్య తెలిపారు.

ఎంపీటీసీ నుంచి ప్రాణహాని ఉందంటూ ఫిర్యాదు

● పోలీసులకు తనబాధను విన్నవించిన బాధితుడు శంకర్


బాధితుడు శంకర్

పీలేరు, జనవరి 25(ఆంధ్రజ్యోతి): పీలేరుకు చెందిన వైసీపీ నాయకుడు, ఎంపీటీసీ సభ్యుడు అయిన స్టాంపు రైటర్ నరసింహారెడ్డి ద్వారా తనకు ప్రాణహాని ఉందంటూ పీలేరు మండలం వేపులబైలుకు చెందిన శంకర అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. శంకర కథనం మేరకు పీలేరు మండలం వేపులబైలు పంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్లు 771లో 78 సెంట్లు, 773/1లో 1.38 ఎకరాలు, 783/1లో 22 సెంట్లు, 801లో 42 సెంట్లు, 802లో 45 సెంట్లు భూమి తమ కుటుంబ ఉమ్మడి ఆస్తిగా ఉందన్నారు. తనకు, తన సోదరుడికి మధ్య ఆస్తి పంపకాలు జరగకపోవడంతో దానిని తాము ఉమ్మడిగా అనుభవించుకుంటూ ఉన్నామన్నారు. అయితే వైసీపీ నేత అయిన నరసింహారెడ్డి తన సోదరుడైన అమరకు మాయమాటలు చెప్పి ఆస్తి రాయించుకున్నాడన్నారు. తాను పలుమార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోకుండా తన వాటాకు రావాల్సిన భూమిని కూడా నరసింహారెడ్డి రెవెన్యూ రికార్డుల్లో తన పేరిట మార్చుకున్నాడన్నారు. గత ప్రభుత్వ హయాంలో తనపై పలుమార్లు భౌతిక దాడులకు పాల్పడడమే కాకుండా చంపేస్తానని ఇంటికి వచ్చి బెదిరించాడన్నారు. అయితే ప్రభుత్వం మారిన తరువాత తన సమస్యపై మదనపల్లెలో జరిగిన సిసోడియా గ్రీవెన్స్ కార్యక్రమంలో కూడా విన్నవించుకున్నానన్నారు. ఇటీవల నరసింహా రెడ్డి తన భూమిలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించాడని, అడ్డుకోబోయిన తనపై దాడి చేశాడన్నారు. ఈ విషయంపై తాను రెండు రోజుల క్రితం పీలేరు పోలీసు లకు ఫిర్యాదు చేశానని, రెవెన్యూ అధికారుల నివేదిక వచ్చే వరకు ఆగమన్నా ఆగకుండా నరసింహారెడ్డి తనపై దౌర్జన్యం చేస్తున్నాడని శంకర తెలిపారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు, కూటమి నేతలు తనకు న్యాయం చేసి ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశాడు. ఈ విషయమై పీలేరు ఎస్‌ఐ బాలకృష్ణ మాట్లాడుతూ నరసింహారెడ్డిపై శంకర ఫిర్యాదు మేరకు పీలేరు అర్బన్ సీఐ యుగంధర్ ఆ భూములను పరిశీలించి రెవెన్యూ అధికారులతో కూడా మాట్లాడారన్నారు. శంకరకు ఎటువంటి సమస్య లేకుండా తాము భద్రత కల్పిస్తామన్నారు.

దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోండి

గుర్రంకొండ, జనవరి 25(ఆంధ్రజ్యోతి): తమ కుమార్తెపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ తల్లిదండ్రులు నాగరాజు, శ్యామలాలు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పట్టణంలోని ఇందిరమ్మకాలనీకి చెందిన నాగరాజు, శ్యామలాలు కూలీ పనులు చేసుకొంటూ జీవనం సాగిస్తున్నారు. వారు ఇంటి వద్ద లేని సమయంలో గురువారం పక్క ఇంటికి చెందిన శ్యామల, పద్మజాలు శ్రీలేఖపై దాడి చేసినట్లు ఫిర్యాదు పేర్కొన్నారు. దీంతో శ్రీలేఖకు గుండెనొప్పి రావడంతో మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి మెరుగుపడడంతో శనివారం ఇంటికి చేరుకొన్నారు. తమ కుమార్తెపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని శ్రీలేఖ తండ్రి నాగరాజ పోలీసులను ఆశ్రయించాడు. పోలీసులు ఫిర్యాదును స్వీకరించి విచారిస్తునట్లు ఇన్‌చార్జి ఎస్‌ఐ శ్రీహరి తెలిపారు.

హంద్రీ-నీవా పనులను వేగవంతం చేయాలి

● సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ఈశ్వరయ్య డిమాండ్


మదనపల్లె సబ్‌కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

మదనపల్లె టౌన్, జనవరి 25(ఆంధ్రజ్యోతి): అన్నమయ్య, చిత్తూరు జిల్లా ప్రజలు, రైతులకు తాగు, సాగునీరు అందించే హంద్రీ-నీవా ప్రాజెక్టు పనులను ప్రభుత్వం వేగవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జి.ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సబ్‌కలెక్టరేట్ ఎదుట సీపీఐ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ హంద్రీ-నీవా కాలువ వెడల్పు పనులు వెంటనే ప్రారంభించి, పదివేల క్యూసెక్కుల నీరు పారేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాయలసీమ జిల్లాలో కరువు తాండవిస్తోందని, 30శాతం వ్యవసాయ భూములకు సాగునీరు అందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి వుందన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 1.40లక్షల ఎకరాలకు సాగు నీరు అందించాలని, కాని హంద్రీ-నీవా కాలువ దీనికి సామర్థ్యం లేదన్నారు. దీనికి అనుగుణంగా ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని, చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు మొరవ పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు శివారెడ్డి, కృష్ణప్ప, సాంబశివ, మురళి, తిరుమల, సురేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కురబ సంఘం రాష్ట్ర కమిటీ ఎన్నిక

● అధ్యక్షుడిగా మూడో సారీ జబ్బల శ్రీనివాసులు


మాట్లాడుతున్న కురబ సంఘం రాష్ట్రఅధ్యక్షుడు జబ్బల శ్రీనివాసులు

మదనపల్లె అర్బన్, జనవరి25 (ఆంధ్రజ్యోతి): కురబసంఘం రాష్ట్ర కమిటీని నూతనంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీలో అధ్యక్షుడిగా జబ్బల శ్రీనివాసులు తిరిగి మూడోసారి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శనివారం కురవంకలోని కురుబ సంఘం రాష్ట్ర కార్యాలయంలో నూతన అధ్యక్షుడు జబ్బల శ్రీనివాసులు మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర కురబ, కురుబ, కురువ సంఘం ఆధ్వర్యంలో కనకదాస్ జయంతి ఉత్సవాలను వైభవంగా నిర్వహించామన్నారు. ఇందుకు హాజరైన ప్రజాప్రతినిధులు, కులబంధువులు అందరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో నూతన రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యుల వివరాలను వెల్లడించారు. రాష్ట్ర కార్యవర్గం గౌరవాధ్యక్షుడుగా తట్టి అర్జున్‌రావు, రాష్ట్ర అధ్యక్షుడిగా మూడోసారీ జబ్బల శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా కె.నాగేశ్వరరావు, కె. రెడ్డికుమార్, కె.మద్యలేటి, కెవి చలపతి, కుప్పం సంతోష్, ట్రెజరర్‌గా సి.విఠల్‌గౌడ్, అధికార ప్రతినిధిగా నంజుండప్ప, ప్రచార కార్యదర్శిగా జె.దుర్గాప్రసాద్, సెక్రటరీలుగా వలిగట్ల వెంకటరమణ, కె.సీతారామయ్య, బి. వీరయ్య, కె.కృష్ణగౌడ్, డీకే రామంజనేయులు, జిరెడ్డెన్న, జి.పోతప్ప, గుంటూరు పరమేష్, ఆర్గనైజేషన్ సెక్రటరీలు కన్నెకల్ బాబు, డి.రఘురాముడు, కె.గోవిందరావు, ఆర్ హరినాథ్, న్యాయ సలహాదారులుగా కె.రవిశంకర్(రాయచోటి), సీహెచ్ అంజయ్య(గన్నవరం), ఆర్ గోపాల్(అనంతపురం), ఈసీ మెంబర్లుగా ఈశ్వరయ్య, బి.జగదీష్, బి.శ్రీనివాసరావు, బి.భూషణం, వై.వెవకటవాణి, వై.మల్లీశ్వరి, జి.చంద్రశేఖర్, కె.రామచంద్ర, సంతోష్, కప్పల అనిల్, డివిటి సోముశేఖర్, జి.రమేష్, రాష్ట్ర యువత అధ్యక్షుడుగా కాటమయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్స్ కె. సురేష్, కె.రామకృష్ణ, జి.శ్రీనివాసులు, ట్రెజరర్ బి.మంజునాథ్, ఉపాధ్యక్షులుగా బండికాశీ(అనంతపురం), పరమేశ్(ఆదోని), బండికేశవ(రాప్తాడ్), రాష్ట్రమహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పరిమళ, ఉపాధ్యక్షురాలుగా ఎం.లక్ష్మీదేవి, కార్యదర్శి పద్మావతి, మహిళా జిల్లా అధ్యక్షురాలు అన్నమయ్య జిల్లాకు కె.కళావతి, ప్రధాన కార్యదర్శిగా లలిత, చిత్తూరు జిల్లా అధ్యక్షురాలుగా ఆర్ లత, ప్రధాన కార్యదర్శిగా సి.లక్ష్మీదేవి, తిరుపతి కుమారి ఎంపిక చేసినట్లు జబ్బల శ్రీనివాసులు తెలిపారు. వారు మూడేళ్లపాటు ఈ పదవుల్లో ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో గుడే రామాంజులు, రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ అభ్యర్థుల వయో పరిమితి పెంచాలి

పీలేరు, జనవరి 25(ఆంధ్రజ్యోతి): పోలీసు కానిస్టేబుల్ అభ్యర్థుల వయో పరిమితి సమస్యను వెంటనే పరిష్కరించి వయోపరిమితిని పెంచాలని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల అమృతతేజ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పీలేరులో శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ కోసం 2022 నవంబరులో అప్పటి వైసీపీ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో భాగంగా 2023 జనవరిలో అభ్యర్థులకు రాత పరీక్ష కూడా నిర్వహించారన్నారు. ఆ తరువాత అనేక కారణాల రీత్యా ఆ అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించలేదన్నారు. ప్రస్తుతం ఆ అభ్యర్థులు వయస్సు మీరిపోయారంటూ తిరస్కరిస్తున్నారని, నిరుద్యోగులు చేయని తప్పుకు బాధ్యుల్ని చేస్తున్నారంటూ అమృత తేజ వాపోయారు. కూటమి ప్రభుత్వం స్పందించి వయో పరిమితి అంశంపై నిరుద్యోగులకు అనుకూలంగా నిర్ణయం తీసుకోవాలన్నారు.

అంతరాయం లేని విద్యుత్ సరఫరాకు చర్యలు


ప్రభుత్వాసుపత్రిలో నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు పనులను పరిశీలిస్తున్న ఏడీ

తంబళ్లపల్లె, జనవరి 25(ఆంధ్రజ్యోతి): వినియోగదారులకు, రైతులకు అంతరాయం లేకుండా నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు చేపట్టినట్లు విద్యుత్ శాఖ ఏడీఈ గోవిందరెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో లో వోల్టేజీ నివారణకు ఏర్పాటు చేసిన నూతన 100 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్ పనులను ఏఈ శేషకుమార్‌తో కలసి ఏడీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మండల వ్యాప్తంగా కోతలు లేని నిరంతర విద్యుత్ సరఫరా కోసం చర్యలు చేపట్టినట్లు తెలి పారు. ఇప్పటికే కన్నెమడుగు, గోపిదిన్నె 33/11 కేవీఏ సబ్‌స్టేషన్లలో 5 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుతో పాటు తంబళ్లపల్లె విద్యుత్ ఉపకేంద్రంలో నూతన కెపాసిటర్ బ్యాంకులను ప్రారంభించామన్నారు. అలాగే మండల కేంద్రంలో లో వోల్టేజి నివారణకు సినిమా థియేటర్, ఆర్టీసీ బస్టాండ్, పాత దూరదర్శన్ రిలే కేంద్రం, పోలీస్‌స్టేషన్‌ల వద్ద 63 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్ల స్థానంలో 100 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపా రు. లైన్ లాస్‌ను నివారించడానికి విద్యుత్ లైన్లకు మరమ్మతులు, నూతన లైన్లు ఏర్పా టు పనులు చేపట్టినట్లు తెలిపారు. కోసువారిపల్లె విద్యుత్ ఉపకేంద్రంలో త్వరలో అదన పు 5ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆయన వెంట లైన్‌మెన్ శంకర, సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

వాల్మీకిపురం, జనవరి 25(ఆంధ్రజ్యోతి) ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం, విద్య, మౌలిక వసతుల కల్పన బాగుండేలా చూసుకోవాలని సోషియల్ ఆడిట్ డీఆర్‌పీ (జిల్లా రిసోర్స్ పర్సన్) పృథ్వీతేజ పేర్కొన్నారు. వాల్మీకిపురం పట్టణంలోని బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో శనివారం సోషియల్ ఆడిట్ నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపాధ్యాయుల పనితీరు, పాఠశాలల పరిశుభ్రత, భోజనం, మౌలిక వసతుల కల్పనతో పాటు విద్యార్థుల సామర్థ్యం, రికార్డులు పరిశీలించారు. అలాగే గురుకులంలో ఇంటర్ విద్య, రోడ్డు సమస్యలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ కల్పన, పాఠశాల కమిటీ చైర్మన్ రాధిక, వైస్ చైర్మన్ రామచంద్ర, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో సామాజిక తనిఖీ

కలకడ, జనవరి 25(ఆంధ్రజ్యోతి): స్థానిక ఆదర్శ పాఠశాలలో వ్యయనిర్వాహణకు సంబంధించి సామాజిక తనిఖీ బృందం మూడు రోజులుగా తనిఖీలు నిర్వహించింది. ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజనానికి సం బంధించిన బియ్యం, సరుకులు, రిజిష్టర్లు, ల్యాబ్, పరికరాలను తనిఖీ చేశారు. అనం తరం బాలురు, బాలికలతో వేర్వేరుగా మాట్లా డి సమస్యల గురించి ఆరాతీశారు. అలాగే తల్లిదండ్రులను సమావేశపరిచి సలహాలు, సూచలను పాటించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మలాంషావలి, రమేష్‌నాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాలో 35 మంది ఉద్యోగాలకు ఎంపిక

మదనపల్లె టౌన్, జనవరి 25(ఆంధ్రజ్యోతి): ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థ, జిల్లా ఉపాధి కల్పన ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళాలో 35 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. శనివారం స్థానిక జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్‌మేళా నిర్వహించారు. నాలుగు ప్రైవేటు సంస్థల ప్రతినిధులు నిర్వహించిన ఇంటర్వ్యూలకు 62 మంది హాజరు కాగా వారిలో ప్రతిభ చూపిన 35 మందిని వివిధ ఉద్యోగాలకు ఎంపిక చేశారు. వారికి రూ.15వేల నుంచి రూ.18వేల వరకు నెలకు వేతనం అందజేయనున్నట్లు ప్రిన్సిపాల్ ఓబులేసు తెలిపారు.

న్యాయవాదుల క్రికెట్ టోర్నమెంట్ అభినందనీయం

● జిల్లా ప్రధాన జడ్జి శ్రీదేవి

కడప రూరల్, జనవరి 25(ఆంధ్రజ్యోతి): న్యాయవాదులు క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించడం అభినందనీయమని జిల్లా ప్రధాన జడ్జి జి.శ్రీదేవి తెలిపారు. గణతంత్ర దినోత్సవాల సందర్భంగా శనివారం కడప బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు బి.గుర్రప్పనాయుడు ఆధ్వర్యంలో కందుల ఓబుళరెడ్డి ఇంజనీరింగ్ కళాలాల మైదానంలో నిర్వహించిన న్యాయవాదుల క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఆమె మాట్లాడుతూ వృత్తి పరంగా ఎప్పుడూ బిజీగా గడుపుతున్న న్యాయవాదులు టోర్నమెంట్ ద్వారా క్రికెట్ ఆడడం మానసికోల్లాసాన్ని చేకూరుస్తుందన్నారు. అనంతరం టోర్నమెంట్‌లో రాయివంశీకృష్ణ, రామస్వామి, విజయప్రసాద్, సురేంద్రరావు టీమ్‌లు పోటీపడగా విన్నర్‌గా సురేంద్రరావు టీమ్, రన్నర్‌గా జిల్లా రాయివంశీ కృష్ణ టీమ్ నిలిచాయి. విజేతలకు నేడు బహుమతులను అందించనున్నారు. కార్యక్రమంలో పలువురు జడ్జిలు, న్యాయవాదులు పాల్గొని టోర్నమెంట్‌ను తిలకించారు.

నూతిలో పడిన గోవు వెలికితీత







పంట పొలాలు అనుకుని ఉన్న బావిలో పడిపోయిన గోవు

సురక్షితంగా బయటపడిన గోవు

యంత్రం సహాయంతో గోవును బయటికి తీస్తున్న దృశ్యం

సిద్దవటం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): మేతకోసం వెళ్లిన గోవు పొరబాటున బావిలో పడింది. స్థానికుల సమచారం అందుకున్న పోలీసులు, రెవెన్యూ సిబ్బంది దాన్ని యబటకు తీశారు. వివరాల్లోకెళితే... స్థానిక గాంధీ వీధి వాసి కాటయ్య గోవు మేత కోసం వెళ్లింది. శుక్రవారం తిరిగి రాకపోవడంతో అతను చుట్టుపక్కల ప్రాంతాల్లో విచారించినా దొరకలేదు. పొలాల్లో ఉన్న బావిలో శుక్రవారం రాత్రి ప్రమాదవశాత్తు పడిపోయిన విషయం తెలుసుకున్న స్థానికులు గ్రామస్థుల సహకారంతో వెలికి తీయడానికి ప్రయత్నించినా ఫలించలేదు. పోలీసులకు, ఇన్‌చార్జి తహసీల్దారుకు సమాచారం ఇవ్వడంతో స్పందించిన అధికారులు శనివారం ఉదయం యంత్రం సహాయంతో నూతిలో పడిన గోవును వెలికితీశారు. స్పందించిన అధికారులకు స్థానికులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ సుబ్బరామచంద్ర, వీఆర్వో కేశవులు, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు చిన్నమండెం విద్యార్థిని



చిన్నమండెం, జనవరి25(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న వీరగాధ 4.0 వ్యాసరచన పోటీల్లో చిన్నమండెం ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిని లోహితారెడ్డి రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రమేశ్ తెలిపారు. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల్లో ప్రథమ స్థాయిలో నిలిచిన లోహితారెడ్డి ఆదివారం విజయవాడలో సన్మానం, ఎస్‌డీపీ చేతుల మీదుగా ప్రశంసాపత్రం జ్ఞాపిక, నగదు బహుమతి అందుకోనున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేశ్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఇలాంటి పోటీల్లో పాల్గొని బహుమతులు పొందినప్పుడే తల్లిదండ్రులు గర్వపడతారని ఉపాధ్యాయులు వివరించారు.

ఢిల్లీ వేడుకలకు మైదుకూరు రైతులు



ఢిల్లీకి చేరిన వెంకటరమణ, మునిసుబ్బమ్మ

కడప రూరల్, జనవరి 25(ఆంధ్రజ్యోతి): ఢిల్లీలో జరిగే గణతంత్ర వేడుకలకు మైదుకూరు మండలం వనిపెంట బిందుసేద్య రైతులు కైపు వెంకటరమణ, కైపు మునిసుబ్బమ్మ వెళ్లారు. న్యూఢిల్లీలో జనవరి 26న జరిగే గణతంత్రదినోత్సవాలకు ప్రత్యేక అతిథులుగా ఎంపిక చేశారని జిల్లా సూక్ష్మసాగు పథకం అధికారి వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఈమేరకు బిందుసేద్యంలో కూరగాయల పంటలను సాగుచేసి అధిక దిగుబడి సాధిస్తున్నందున వారికి కేంద్రం నుంచి ఆహ్వానం అందింది. ఈ మేరకు వారు ఢిల్లీకి పయనమై వెళ్లారని తెలిపారు.

చెక్‌పోస్టుల్లో కట్టుదిట్టంగా తనిఖీ చేపట్టాలి

24గంటలు నిఘా ఏర్పాటు



చెక్‌పోస్టు తనిఖీ చేస్తున్న ఎస్పీ

కడప క్రైం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): చెక్‌పోస్టుల వద్ద కట్టుదిట్టంగా తనిఖీ చేపట్టాల ని ఎస్పీ ఈజీ అశోక్‌కుమార్ ఆదేశించారు. గంజాయి, అక్రమ మద్యం, నిషేధిత పదార్థాలు, ఇతర వస్తువుల అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. దువ్వూరు పీఎస్ పరిధిలోని ఇడమడక అంతర్ జిల్లా చెక్‌పోస్టును ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. సిబ్బందికి పలు ఆదేశాలు జారీ చేశారు. 24గంటలూ నిఘా పెట్టి ప్రతి వాహనాన్నీ క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరమే పంపించాలని చెక్‌పోస్టు సిబ్బందికి ఆయన సూచించారు.

అంధ విద్యార్థినికి కలెక్టర్, జేసీ ప్రశంస



విద్యార్థినిని అభినందిస్తున్న కలెక్టర్, జేసీ

కడప ఎడ్యుకేషన్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ కళాశాల విద్యార్థిని నజియా తబుసుం దేశభక్తి గీతం పాడడంతో కలెక్టర్ డాక్టర్ శ్రీధర్, జేసీ అదితిసింగ్ ప్రశంసించారు. కలెక్టర్ సభాభవనంలో శనివారం జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించారు. ఇందులో అంధ విద్యార్థిని పాడిన దేశభక్తి గీతం ఆకట్టుకుంది. ఆమెను కలెక్టర్, జేసీ ప్రశంసిస్తూ మెమెంటోతో సత్కరించారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రమణ తదితరులు పాల్గొన్నారు.

కువైట్ కష్టాల నుంచి గట్టెక్కిన మహిళ



బాధిత మహిళ, ఆమె భర్తతో రహమతుల్లా

కడప మారుతీనగర్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): మంత్రి నారా లోకేష్ జోక్యంతో కువైట్‌లో ఎదుర్కొంటున్న నరకయాతనల నుంచి సురక్షితంగా కడప చేరుకున్నట్లు ఎన్‌ఆర్‌ఐ టీడీపీ కువైట్ ఉపాధ్యక్షుడు రహమతుల్లా పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎన్‌ఆర్‌ఐ టీడీపీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ కుటుంబ పోషణ కోసం ఏజెంట్ల మాటలు నమ్మి కుమారి కువైట్ వెళ్ళిందన్నారు. రెండు కాళ్లకు సర్జరీ చేయించుకున్న ఆమె వాళ్ళు చెప్పే పనులు చేయలేక, శేఠ్‌లు పెట్టే ఇబ్బందులు తట్టుకోలేక నరకయాతన అనుభవించింది. ఆ బాధలు భరించలేక ఆత్మహత్యే శరణ్యం అంటూ సెల్‌ఫోన్‌లో చిత్రీకరించిన వీడియోను ఆమె బంధువుల ద్వారా తమ కార్యాలయాన్ని ఆశ్రయించడంతో మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. అంతేకాకుండా కడప నుంచి ఆమెను కువైట్‌కు పంపిన ఏజెంట్‌తో, కువైట్‌లోని శేఠ్‌తో సంప్రదించామన్నారు. కువైట్‌లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుమారితో మాట్లాడి సురక్షితంగా ఆమెను కడపకు రప్పించి వారి కుటుంబీకుల వద్దకు చేర్చినట్లు వెల్లడించారు. బాధిత కుటుంబీకులు మంత్రి నారా లోకేశ్, ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే మాధవి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసాపేట శివ, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీజీబీ ప్రధాన కార్యాలయం

'సీమ' ఆత్మగౌరవం

ఏపీజీబీని తరలించబోమని ప్రకటించాలి ● ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, ఎంప్లాయీస్ అసోసియేషన్ వినతి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి

జమ్మలమడుగు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): రాయలసీమకు నడిబొడ్డున ఉన్న ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని అమరావతికి తరలించనని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించాలని ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి విన్నవించారు. శనివారం ఉదయం జమ్మలమడుగు తహసీల్దారు కార్యాలయం ఎదురుగా ఏపీజీబీ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డి.మహమ్మద్, ఇతర సంఘాల నేతల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఏపీజీబీ ఎంప్లాయీస్ అసోసియేషన్‌కు సంఘీభావం తెలిపిన ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాయలసీమ వాసిగా ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతికి ఏపీజీబీ ప్రధాన కార్యాలయాన్ని తరలించకుండా అభివృద్ధి చేయాలన్నారు. జాతీయస్థాయిలో అన్ని బ్యాంకులకంటే మంచి ఆదాయంతో నడుస్తూ అభివృద్ధికి దోహదపడుతూ రుణాలు అందించి గ్రామీణ ప్రజలకు అండదండలు ఇస్తోందన్నారు. అలాంటి బ్యాంకు ప్రధాన కార్యాలయం కడప జిల్లా కేంద్రంలో రూ.25 కోట్లతో అన్ని వసతులతో నిర్మించిన ప్రధాన కార్యాలయాన్ని అమరావతికి తరలిస్తామని ప్రకటించడం ప్రజలకు, ఆ బ్యాంకుల సిబ్బందిని ఇబ్బంది కలిగించడమేనన్నారు. ఎక్కువ వ్యాపారం ఆర్థికంగా గ్రామీణ ప్రజలకు రుణాలు ఇచ్చి వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్న బ్యాంకులను, ఆ కార్యాలయాల రీజియన్ బ్యాంకులను ప్రభుత్వం నిర్లక్ష్యంతో మార్చడం విరమించుకోవాలన్నారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బడిగించల చంద్రమౌళి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు తరలింపును వ్యతిరేకిస్తూ ప్రజలు స్వచ్ఛందంగా జమ్మలమడుగులో సంతకాల సేకరణ జరిగింది. కడపలో రీజియన్ కార్యాలయాన్ని తరలిస్తే ప్రజలు, బ్యాంకర్లు తిరుగుబాటు తప్పదన్నారు. ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకుల మేనేజర్లు, అసోసియేషన్ నేతలు, ఇతర సంఘాల నేతలు కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి తాము అడ్డంకి కాదని, కేవలం గ్రామీణ బ్యాంకులు ప్రజలకు సేవ చేసే ప్రధాన కార్యాలయాన్ని తరలించడం మానుకోకపోతే పోరాటం తప్పదన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రటరి రోహిత్ మనోజ్, పెన్షనర్స్ అసోసియేషన్ నేతలు సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి గురివిరెడ్డి, ఎల్ఐసీ నేత నరసింహం, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్, సీపీఎం, వైసీపీ నేతలు దాసు, దన్నవాడ మహేశ్వరరెడ్డి, మల్కిరెడ్డి హనుమంతరెడ్డి, గూడెం చెరువు నాగేశ్వరరెడ్డి, పురుషోత్తంరెడ్డి, దేవగుడి చంద్రశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

28 నుంచి దేవుని కడప వార్షిక బ్రహ్మోత్సవాలు

కడప కల్చరల్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): తిరుమల తొలిగడప దేవుని కడప లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు 28వ తేదీ ఫిబ్రవరి 7 వరకూ జరుగనున్నాయి. 28న మంగళవారం ఆలయంలో ధ్వజారోహణం, 31న శుక్రవారం శ్రీవారు సింహవాహనంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఫిబ్రవరి 2న గరుడసేవ, 3న తిరుమలేశుని కల్యాణోత్సవం, గజవాహనం, 4న మంగళవారం రథోత్సవం (తిరునాళ్ల) వైభవోపేతంగా జరుగనున్నట్లు ఆలయ ఇన్‌స్పెక్టర్ ఈశ్వర్‌రెడ్డి తెలిపారు. భక్తులు బ్రహ్మోత్సవాలకు హాజరై తిరుమలేశుని సేవలో తరించాలని కోరారు.

లారీ బోల్తా - తప్పిన ప్రమాదం

అనుమానంతో సీజ్ చేసిన రెవెన్యూ అధికారులు



అదుపు తప్పి బోల్తాపడిన లారీ

పులివెందుల టౌన్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): అదుపు తప్పి లారీ రోడ్డు పక్కన ఉన్న కరెంటు స్తంభాన్ని ఢీకొట్టి బోల్తాపడింది. శనివారం తెల్లవారు జామున ఎర్రిపల్లె వద్ద ప్రకాశం జిల్లా గురజాల నుంచి సత్యసాయి జిల్లా మడకశిరకు వెళుతున్న బియ్యం లారీ అదుపు తప్పి బోల్తాపడింది. పులివెందుల నుంచి వెళుతున్న బైక్ అడ్డు రావడంతో తప్పించబోయి బోల్తాపడింది. లారీలో 26 కిలోల బస్తాలు 962 ఉన్నాయి. కరెంటు పోల్‌కి ఢీకొట్టడంతో పోల్ విరిగి లారీపై పడింది. వైర్లు కింద పడకపోవడంతో అదృష్టవశాత్తు ప్రమాదం తప్పింది. లారీలో రవాణా అయ్యేది రేషన్ బియ్యం అ నే అనుమానంతో లారీని సీజ్ చేశారని ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ సుధీర్ తెలిపారు.

కొండాపురంలో చోరీ

కొండాపురం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): స్థానిక బ్రాంది షాపు వద్ద చంద్రశేఖర్‌రెడ్డి ఇంట్లో శనివారం ఉదయం బంగారు, నగదు చోరీకి గురైంది. ఇంట్లో ఆరు తులాల బంగారు, రూ.60,000 నగదు చోరీకి గురైంది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి వాకిటిపై నున్న తాళం చెవి తీసి బీరువా పగులగొట్టి చోరీ చేసినట్లు కొండాపురం ఎస్‌ఐ విద్యాసాగర్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

వేలం అడ్డుకున్నారని ఫిర్యాదు

బ్రహ్మంగారిమఠం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): వేలం పాటను అడ్డుకున్నందుకు దివంగత మఠాధిపతి వీరభోగ వసంత వేంకటేశ్వరస్వామి సతీమణి మారుతీ మాలక్షుమ్మపై ఫిట్‌పర్సన్ శంకరబాలాజీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్‌ఐ చంద్రశేఖర్ వివరాల మేరకు.. బ్రహ్మంగారిమఠం దేవస్థానంలో శుక్రవారం దేవదాయ శాఖ అధికారులు వేలం నిర్వహిస్తుండగా ఆమె అడ్డుకుందన్నారు. ప్రభుత్వ విధులకు అడ్డుతగిలిందని ఆమెపై ఫిట్‌పర్సన్ ఫిర్యాదు చేశారు.

మహిళ ఆత్మహత్య

ఎర్రగుంట్ల, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): కలమల్ల-ముద్దనూరు రైల్వేస్టేషన్ల మధ్యలో చిన్నగాళ్ల బుజ్జి(49) శనివారం రైలుకిందపడి ఆత్మహత్యకు పాల్పడినట్లు రైల్వే ఎస్‌ఐ సునీల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈమె సున్నపురాళ్లపల్లె వాసిగా గుర్తించి మానసిక స్థితి బాగాలేనట్లు తెలిపారు. మృతురాలికి భర్త ఏసయ్య, ఇద్దరు ఆడపిల్లలు, కుమారుడు ఉన్నారన్నారు. కేసునమోదు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

మన ఓటు దేశ భవిష్యత్తు



ర్యాలీలో ప్రిన్సిపాల్ రఘునాథరెడ్డి

కడప ఎడ్యుకేషన్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): ఓటు దేశ భవిష్యత్తుపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.రఘునాథరెడ్డి అన్నారు. శనివారం యోగివేమన విశ్వవిద్యాలయం జాతీయ సేవా కేంద్రం యూనిట్-9 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఓటు హక్కుపై ప్రజాస్వామ్య వ్యవస్థపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధమని, ఏ రకమైన ప్రలోభాలకు లోనవకుండా ఓటు హక్కుని వినియోగించుకోవాలన్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎన్.వెంకటరామిరెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె.శ్రీనివాసరావు, జాతీయ ఓటర్ల దినోత్సవం ఉద్దేశాన్ని వివరిస్తూ వలంటీర్స్‌చే ప్రతిజ్ఞ చేయించి వైవీయూ నుంచి రేడియో స్టేషన్, శివాజీనగర్‌లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. 18ఏళ్ల నిండిన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు చేయించి ఓటు వినియోగంపై అవగాహన కల్పించారు.

వ్యక్తిపై దాడి - కేసు నమోదు

పులివెందుల టౌన్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): మోటున్నూతలపల్లెలో గడ్డం గంగాధర్‌పై దాడి జరిగింది. శనివారం తన పొలం నుంచి ఇంటికి వెళుతుండగా మాటు వేసి ఆర్.గంగాధర్ అనే వ్యక్తి తలపై కొట్టినట్లు తెలిపారు. గంగాధర్ మాట్లాడుతూ తనకు ఎలాంటి కక్షలు, గొడవలు లేకపోయినా అనవసరంగా దాడి చేశాడన్నారు. వెనక నుంచి దాడి చేయడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయన్నారు. తనకు ఆర్.గంగాధర్‌తో ప్రాణహాని ఉందని అందుకే పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశానని తెలిపారు.

రోడ్డు ప్రమాదాలతో కుటుంబాలు ఛిద్రం : డీటీఓ



పీలేరులో జరిగిన అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డీటీవో ప్రసాద్

పీలేరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): కుటుంబాలను రోడ్డు ప్రమాదాలు ఛిద్రం చేస్తాయన్న సత్యాన్ని గ్రహించి వాహ నాలను జాగ్రత్తగా నడపాలని జిల్లా రవాణా అధికారి (డీటీఓ) ప్రసాద్ వాహనదారులకు సూచించారు. 36వ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శనివారం పీలేరు ఎంవీఐ కార్యాలయం లో రోడ్డు భద్రతపై డ్రైవర్లకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనాలు నడిపేటప్పుడు సీటు బెల్టు ను విధిగా ధరించాలన్నారు. హెల్మెట్లు, సీటు బెల్టుల కారణంగా అనేకమంది ప్రమాదాల్లో ప్రాణాలు కాపాడుకోగలిగారన్నారు. దేశంలో ఏటా 1.68 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారని, దేశానికి రూ.3 లక్షల కోట్ల మేర నష్టం కలుగుతోందన్నారు. పీలేరు అర్బన్ ఎస్‌ఐ బాలకృష్ణ మాట్లాడుతూ ఆటోలు, లగేజీ వాహనాలు, స్కూలు బస్సులు నడిపే డ్రైవర్లు బాధ్యతగా మెలగాలని, అధిక లోడు, ర్యాష్ డ్రైవింగ్ చేయరాదన్నారు. ప్రతి వాహనానికీ విధిగా బీమా చేయించాలన్నారు. పీలేరు ఎంవీఐ విజయకుమారి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి మొదటి గంట చాలా కీలకమైందని, ఆ సమయంలో చికిత్స అందిస్తే ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుందన్నారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారిని రక్షించిన వారిని కేంద్ర ప్రభుత్వం 'గుడ్ సమారిటన్'గా గుర్తించి నగదు ప్రోత్సాహం కూడా ఇస్తుందన్నారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డ్రైవర్లకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించా రు. కార్యక్రమంలో పీలేరు డీఎం బండ్ల కుమార్, ఆర్‌అండ్‌బీ డీఈ ధనలక్ష్మి, 'షీ' సంస్థ అధ్యక్షురాలు పీవీఎస్ లక్ష్మి, రాయల్, సుధాకర్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మహేశ్, సభ్యులు శశి, చెంగయ్య, సుబ్రహ్మణ్యం, డాక్టర్ ఆనందరెడ్డి, వీఎస్ఎన్ విద్యా సంస్థల అధినేత్రి మాధవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి శ్రీధర్ అదృశ్యం



వేంపల్లె, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): వేంపల్లె పట్ట ణం శ్రీరామ్ నగర్ వాసి తమ్మిశెట్టి శ్రీధర్ అదృశ్యమయ్యాడు. ఈనెల 18వ తేదీన ఇంటి నుంచి ఉద యం 8 గంటలకు చక్రాయపేటలో కాలేజీకి వెళ్లి తిరిగి రా లేదు. అమ్మమ్మ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు సీఐ సురేష్‌రెడ్డి తెలిపారు. బంధువుల ఇళ్ల వద్ద, గ్రామాల్లోను వెతికినా కనిపించకపోవడంతో ఫిర్యాదు చేసినట్లు విద్యార్థి బంధువులు తెలిపారు. ఎక్కడైన కనిపిస్తే వేంపల్లె పోలీస్‌స్టేషన్‌కు తరలించాలని ఎస్‌ఐ రంగారావు విజ్ఞప్తి చేశారు.

కెరియర్ అభివృద్ధిపై అవగాహన పెంచుకోవాలి

మదనపల్లె టౌన్, జనవరి 25(ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్ విద్యార్థులు కెరియర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్‌పై అవగాహన పెంచుకోవాలని అస్లేలర్న్ టెక్నాలజీస్ ఎండీ అలీ(బెంగళూరు) పేర్కొన్నారు. స్థానిక ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ఫైనలియర్ విద్యార్థులకు కెరియర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ రామలింగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఇంజనీరింగ్ చదువుతో పాటు భవిష్యత్‌లో తీసుకోబోయే కోర్సులు, ఉద్యోగాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సతీష్‌బాబు, హెచ్‌వోడీలు, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ మనోజ్‌కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మాంసం దుకాణ యజమానులకు నోటీసులు

కలికిరి, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం పట్టణంలో మాంసం దుకాణాలు తెరవకూడదని కలికిరి పంచాయతీ కార్యదర్శి అశోక్ దుకాణ యజమానులకు నోటీసులు అందజేశారు. తొందరపడి అమ్మకాలు జరపొచ్చనే అనుమానంతో కార్యదర్శి సొంతంగా పట్టణంలో పర్యటించి నోటీసులు అందజేశారు.

రేపటి నుంచి ఫుట్‌బాల్ బాలికల లీగ్ పోటీలు

మదనపల్లె టౌన్, జనవరి 25(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ఖేలో ఇండియాలో భాగంగా దేశ వ్యాప్తంగా బాలికలకు ఫుట్‌బాల్ లీగ్ పోటీలు నిర్వహిస్తోందని అన్నమయ్య జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు దిలీప్‌కుమార్, మురళీధర్ పేర్కొన్నారు. జిల్లా నుంచి ఆరు జట్లను ఎంపిక చేశామన్నారు. 27వ తేదీ నుంచి ఫిబ్రవరి 7వ తేదీ వరకు జడ్పీహైస్కూల్ మైదానంలో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు.